ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 02 సంచిక -321 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 8 మార్చి 2026

## గద్దర్ సినీ అవార్డుల ప్రకటన



- చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు
- కమలహాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు
- సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డు
- ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి
- ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా
- ఉత్తమ తృతీయ చిత్రరా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో
- ఉత్తమ నటుడిగా నాగచైతన్య..
- ఉత్తమ నటిగా రష్మిక మందన్నా
- ఉత్తమ దర్శకుడిగా సాయిలు
- ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్
- ఉగాది రోజు అవార్డుల బహుకరణ

2లో.




## త్వరలో రివర్స్ మైగ్రేషన్ కూడా సాధ్యమే



**ప్రపంచ దేశాల అభివృద్ధిలో భారీతీయుల పాత్ర**

**ఎక్కడికి వెళ్లినా భారతీయ నిపుణులు కనిపిస్తారు**

**గ్రీన్ ఎనర్జీలో స్వయం సమృద్ధితో పాటు, ఎగుమతికి అవకాశం**

**సంతానోత్పత్తిని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉంది**

**ఢిల్లీ సదస్సులో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు**

న్యూఢిల్లీ,**మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -** నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వచ్చే రోజులు వచ్చాయని, త్వరలోనే 'రివర్స్ మైగ్రేషన్' ప్రారంభమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు.గతంలో మన నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రాంతాలకు వెళ్లడం 'మేధో వలస'గా భావించేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రపంచ గమనంలో భారతీయుల పాత్ర, నాలెడ్జ్ ఎకానమీలో దేశం సాధించబోతున్న

మిగతా 2లో.

## వంటగ్యాస్ బాదుడు

**షాకిచ్చిన మోడీ సర్కార్**

**గృహ వినియోగ సిలిండర్‌పై రూ.60**

**వాణిజ్య సిలిండర్‌పై రూ.115 పెంపు**



**న్యూఢిల్లీ :మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను భారీగా పెంచింది. ప్రజలపై భారీ భారం మోపింది. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ. 60, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్‌పై రూ. 115 మేర ధరలు పెంచింది. దీంతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వంటగ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయి. పెరిగిన ధరలు శనివారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఈ ధరల పెరుగుదల భారం సాధారణ ప్రజలతో పాటు చిన్న వ్యాపారులు, హౌటళ్లు, రెస్టారెంట్లపై పడనున్నది.

మిగతా 2లో.

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

**ఇది సిగ్గుచేటైన విసయంగా పరిగణిస్తున్నాం**

**ముర్ముకు బెంగాల్‌లో అవమానంపై మమతపై మోడీ ఆగ్రహం**



**న్యూఢిల్లీ,మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమబెంగాల్‌లో పాల్గొనాల్సిన అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్ వేదికను మార్చడం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆ కార్యక్రమానికి గైర్హాజరు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో స్పందించారు.

మిగతా 2లో.

## జగన్ ను ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రపూరిత ఆరోపణలు

**తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పారన్న సజ్జల**

**తమ హయాంలో తిరుమలలో క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని వెల్లడి**

**బీఆర్ నాయుడు విషయంలో చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్న**



అమరావతి,**మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -** వైసీపీ అధినేత జగన్ ను రాజకీయంగా ఎదుర్కోలేకే ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల లడ్డూ ప్రసాదంపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన

మిగతా 2లో.

## వీడిన కల్తీ పాల మిస్టరీ

**పాలల్లో విష రసాయనాలు మిళితం**

**ఎంసీల్ పూత కారణంగా రసాయనాల ఉత్పత్తి**

**అవి పాలల్లో కలవడంతో విషపూర్తింగా మార్పు**

**ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు వెల్లడి**



అమరావతి,**మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -** రాజమండ్రిలో కల్తీ పాల మరణాలపై ఫోరెన్సిక్ ల్యాబ్ సంచలన విషయాలు వెల్లడించింది. ఈ కేసులో ఐదుగురి మరణాలకు సంబంధించిన ల్యాబ్‌ల నుంచి వచ్చిన తుది రిపోర్టును శనివారం అధికారులు వెల్లడించారు. ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం.. పాల వ్యాపారి సరఫరా చేసిన పాలలో 'విషపూరిత కెమికల్ కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. రసాయనాలు కలిసిన కల్తీ పాలను తాగడం వల్ల బాధితుల కిడ్నీలు పూర్తిగా దెబ్బతిని వారు

మిగతా 2లో.

## గల్ఫ్‌కు సారీ

**ఇక మీపై దాడులు చేయబోం క్షమించండి**

**ఎనిమిదో రోజుకు చేరుకున్న యుద్ధం**

**ఇప్పటి వరకు చేసిన దాడికి 'సారీ' అన్న పెజెష్కియాన్**

**గల్ఫ్ దేశాలపై ఇక దాడులు చేయబోమన్న అధ్యక్షుడు**

**న్యూఢిల్లీ,మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్)**



అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కొనసాగుతున్న సమయంలో, గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆస్తులపై బాంబు దాడులు చేస్తోంది. తమ దేశంపై దాడులు చేస్తే ప్రతిదాడి చేస్తామని గల్ఫ్ దేశాలు కూడా ఇరాన్‌ను హెచ్చరించాయి. ఇలాంటి తరుణంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది.

మిగతా 2లో.

## అభివృద్ధికి, ఆదాయ లెక్కలకు పొంతనేదీ

**ఆందోళనకరంగా ఎపి ఆర్థికస్థితి**

**తప్పుడు లెక్కలతోతప్పుదోవ పట్టించే యత్నం**

**ఎక్స్ వేదికగా పయ్యావుల కేశవ్‌పై బొత్స ఆగ్రహం**



2లో.



## శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

**లొంగిన మావోయిస్టులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత**

**130 మంది మావోయిస్టులు లొంగుబాటు**

**గణపతి కూడా లొంగి పోవాలన్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -** శాంతియుత వాతావరణంలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తాం. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం అని అన్నారు. 130 మంది మావోయిస్టులు శనివారం

మిగతా 2లో.

# వంటగ్యాస్ బాదుడు

**మొదటిపేజీ తరువాయి**

పెరిగిన ధరల ప్రకారం.. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీ డొమెస్టిక్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.853 నుంచి రూ.913కు ఎగబాకనుంది. ముంబయిలో రూ.852.50 నుంచి రూ.912.50కు, కోల్‌కతాలో రూ.879 నుంచి రూ.930కి, చెన్నైలో రూ.868.50 నుంచి రూ.928.50కు ధరలు పెరగనున్నాయి. ఇక హైదరాబాద్‌లోనూ ఈ సిలిండర్‌పై రూ.60 పెరిగింది. ధర రూ.905 నుంచి 965కు ఎగబాకింది.

ఇక 19కేజీల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.1768.50 నుంచి రూ.1883కు పెరగనున్నది. ఇది ముంబయిలో 1720.50 నుంచి రూ.1835కు, కోల్‌కతాలో రూ.1875.50 నుంచి రూ.1990కి, చెన్నైలో రూ.1929 నుంచి 2043.50కు చేరనున్నది. ఇక హైదరాబాద్‌లో వాణిజ్య సిలిండర్ ధర రూ.2105.50కు చేరింది.

కాగా దేశంలో ఇంధన కొరత లేదనీ, సరఫరాలో అంతరాయాల గురించి వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర పెట్రోలియం సహజవాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి గతంలో వెల్లడించారు. చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కూడా కేంద్రం అంటోంది. అయితే తాజా ధరల పెంపుతో కేంద్రం మాటలు నిజం కావని తేలిపోయిందని విశ్లేషకులు అంటున్నారు.

## శాంతియుత వాతావరణమమే శ్రీరామరక్ష

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 ఆయుధాలను సరెండర్ చేశారు. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు తీవ్ర కృషిచేశారు. పోలీసులు మావోయిస్టుల్లో నమ్మకం కల్పించారు. దేవ్‌జీ, ఆయన మిత్రబృందం కొన్ని ప్రతిపాదనలు చేశారు. తమ సమస్యలు పరిష్కరిస్తే లొంగిపోతామని చెప్పారు'. ఃాష్ట్ర స్థాయిలో మేం చేయగలిగిందంతా చేస్తాం. మావోయిస్టు అగ్రనేత గణపతి కూడా లొంగిపోవాలి. అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఏడుగురు కూడా.. త్వరగా లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పించాలని అమిత్ షా చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు కూడా అందజేస్తాం. ప్రత్యేకమైన ఆరోగ్య భద్రత కార్డులు ఇస్తాం' అని రేవంత్ రెడ్డి హామీ చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు అవసరమైన వసతులు కల్పిస్తాం. మావోయిస్టుల హోదాలను బట్టి ప్యాకేజీ కల్పిస్తాం. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని అన్నారు.

## జగన్ ను ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రపూరిత ఆరోపణలు

**మొదటిపేజీ తరువాయి**

ఈ వ్యాఖ్యలు చేశారు.లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, కెమికల్స్ కలిపారంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని సజ్జల కొట్టిపారేశారు. వైసీపీ హయాంలోనే తిరుమలలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. మార్కెట్‌లో హెరిటేజ్ నెయ్యి ధర కంటే ఇందాపూర్, అమూల్ నెయ్యి ధరలు తక్కువగా ఉన్నాయని... కేవలం కొన్ని సంస్థలకు లబ్ధి చేకూర్చడానికే నెయ్యి కాంట్రాక్టుల విషయంలో చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. నెయ్యి కాంట్రాక్టుల వెనుక భారీ ఆర్థిక కుంభకోణం దాగి ఉందని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని సజ్జల డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసి స్వామివారి సొమ్మును దోచుకోవడమే ఈ విష ప్రచారం వెనుక ఉన్న అసలు ఉద్దేశమని విమర్శించారు.టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి సంబంధించిన వీడియోల వివాదంపై సజ్జల స్పందిస్తూ... గతంలో తమ హయాంలో సినీ నటుడు పృథ్వీపై ఆరోపణలు రాగానే తక్షణమే రాజీనామా చేయించామని, కానీ ఇప్పుడు బీఆర్ నాయుడి విషయంలో చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీఆర్ నాయుడు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భక్తుల విశ్వాసాలపై చంద్రబాబుకు విశ్వాసం లేదనే విషయం మరోసారి అర్థమయిందని అన్నారు.

## రాష్ట్రపతినే అవమానిస్తారా ?

**మొదటిపేజీ తరువాయి**

ఇది సిగ్గుచేటని, మునుపెన్నడూ జరగలేదని టీఎంసీ పైన, మమతా బెనర్జీ ప్రభుత్వంపైన మండిపడ్డారు. 'ఇది సిగ్గుచేటు వ్యవహారం. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ప్రజాస్వామ్యం, గిరిజన వర్గాల సాధికారతకపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి నైతికస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ చర్య ఉంది. గిరిజన కమ్యూనిటీకి చెందిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజల మనసుల్లో అపార దుఃఖాన్ని కలిగించింది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమబెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం అన్ని హద్దులు అతిక్రమించిందనీ, రాష్ట్రపతికి జరిగిన అవమానానికి ప్రభుత్వ యంత్రాగానిదే బాధ్యత అని అన్నారు.ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు హాజరయ్యేందుకు రాష్ట్రపతి సిలిగురికి వెళ్లారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్రపతికి ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, సీనియర్ అధికారులు కానీ స్వాగతం పలకాల్సి ఉంది. అయితే అధికారికంగా స్వాగతించడానికి ప్రభుత్వం తరఫున ఎవరూ రాలేదు. ముందుగా అనుకున్న సదస్సు వేదికకు భద్రతా కారణాలతో ప్రభుత్వం అనుమతి కూడా ఇవ్వలేదు. ఈ పరిణామాలపై రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. దీనికి కారణం ఏమిటో వారికే తెలియాలని, అయితే తనపై మమత ప్రభుత్వంపై ఎలాంటి ద్వేషంలేదని, ఆమె తనకు సోదరితో సమానమని అన్నారు. తాను కూడా బెంగాల్ కూతుర్నేనని గుర్తుచేశారు.

# గద్దర్ సినీ అవార్డుల ప్రకటన

**చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు**

**కమలహాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు**

**సుద్దాల అశోక్ తేజకు సినారె అవార్డు**

**ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి**

**ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా**

**ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో**

**ఉత్తమ నటుడిగా నాగచైతన్య..**

**ఉత్తమ నటిగా రష్మిక మందన్నా**

**ఉత్తమ దర్శకుడిగా సాయిలు**

**ఉత్తమ సంగీత దర్శకుడు - మార్క్ రాబిన్**

**ఉగాది రోజు అవార్డుల బహుకరణ**



హైదరాబాద్,**మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్)**

గద్దర్ సినీ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2025లో విడుదలైన చిత్రాలకు గద్దర్ అవార్డులను శనివారం ప్రకటించారు. అగ్ర నటుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. ఇక, ప్రముఖ నటుడు కమల్ హాసన్‌ను పైడి జయరాజ్ అవార్డు, గేయ రచయిత సుద్దాల అశోక్ తేజను సినారె అవార్డు వరించింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు, షార్ట్‌ఫిల్మ్‌లకు ఈ అవార్డులు ప్రకటించారు. మార్చి 19 ఉగాది రోజున ఈ పురస్కారాల ప్రదానం జరగనుంది. ఈ ప్రకటన సినీ వర్గాల్లో, అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గతేడాది ప్రారంభమైన ఈ పురస్కారాల పరంపర, ఈసారి మరిన్ని ప్రతిష్ఠాత్మక విభాగాలతో ముందుకు వచ్చింది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవికి 'ఎన్టీఆర్ నేషనల్' అవార్డు ప్రకటించడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డుల స్థానంలో సినీ కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాదాపు దశాబ్ద కాలంపాటు నిలిచిపోయిన ప్రభుత్వ పురస్కారాల సంప్రదాయం రేవంత్‌రెడ్డి సర్కార్‌లో మళ్లీ ప్రారంభం కావడంతో కళాకారులకు ఎంతగానో ప్రోత్సాహంగా ఉందని సినీ ప్రముఖులు చెబుతున్నారు. ఈసారి ఉగాది రోజున సినీతారల సందడితో ఈ వేడుకను అత్యంత వైభవంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహించనుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' రెండో విడత విజేతలను జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది అవార్డుల్లో దిగ్గజ నటీనటులు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేశారు. ఈ ఏడాది వివిధ విభాగాల్లో ఎంపికైన ప్రముఖుల జాబితాను ప్రకటించింది. స్పెషల్ అవార్డుల విభాగంలో ఎన్టీఆర్ జాతీయ అవార్డు – చిరంజీవిని వరించింది. రఘుపతి వెంకయ్య అవార్డు – రమేశ్ ప్రసాద్, పైడి జయరాజ్ అవార్డు – కమల్ హాసన్,నాగిరెడ్డి చక్రపాణి అవార్డు – అశ్వనీదత్,ఏఎన్ఆర్ అవార్డు – జయసుధ, టీఎల్.కాంతారావు అవార్డు – ఆర్.నారాయణ మూర్తి,సి.నారాయణ రెడ్డి అవార్డు – సుద్దాల అశోక్ తేజ,బీఎన్ రెడ్డి అవార్డు – సింగీతం శ్రీనివాసరావులను వరించాయి. ఇక ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా, ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షోలను ఎంపిక చేశారు. ఉత్తమ నటుడు – నాగచైతన్య (తండేల్),ఉత్తమ నటి – రష్మిక (ది గర్ల్ ఫ్రెండ్),ఉత్తమ దర్శకుడు – సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి),బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ అన్ నేషనల్ ఇంటిగ్రేషన్ – తండేల్,ఉత్తమ సందేశాత్మక చిత్రం – కోర్ట్,ఉత్తమ ప్రజాదరణ చిత్రం – సంక్రాంతికి వస్తున్నాం,ఉత్తమ నూతన దర్శకుడు – సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్),ఉత్తమ బాలల చిత్రం–అనగనగా ఉత్తమ సహాయ నటుడు – శివాజీ (దండోరా),ఉత్తమ సహాయ నటి – భూమిక (యుఫోరియా),ఉత్తమ సంగీత దర్శకుడు – మార్క్ రాబిన్ (దండోరా),ఉత్తమ గాయకుడు – అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి),ఉత్తమ గాయని – సాహితీ చాగంటి (కన్నప్ప), ఉత్తమ బాలనటుడు – మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో),ఉత్తమ కథా రచయిత – గుణశేఖర్ (యుఫోరియా),ఉత్తమ స్క్రీన్ ప్లే – అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం),ఉత్తమ గేయ రచయిత – నందకిశోర్ (కుబేర),ఉత్తమ సినిమాటోగ్రాఫర్ – కార్తీక్ ఘట్టమనేని (మిరాయ్),ఉత్తమ ఎడిటర్ – శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్),ఉత్తమ ఆడియోగ్రాఫర్ – ఎం.ఆర్ రాధాకృష్ణన్ (కిష్కింధపురి),ఉత్తమ కొరియోగ్రాఫర్ – సందీప్ (ఛాంపియన్),ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ – తోటతరణి (ఛాంపియన్),ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ – గోవిందరాజు (అఖండ –2),ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ – చంద్రకాంత్ (ఛాంపియన్),ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్ – పీటర్ హెయిన్స్ (ఛాంపియన్),స్పెషల్ జ్యూరీ అవార్డుల కింద శ్రీరాజ్ రాచకొండ (23 ఫిల్మ్),చైతు జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి),రోషన్ మేక (ఛాంపియన్),అనంతిక (8 వసంతాలు)కు దక్కాయి. గద్దర్ అవార్డులపై సినీరంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ అవార్డులను మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించే వేడుకలో ప్రదానం చేయనున్నారు. స్పెషల్ జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ నేతృత్వంలోని కమిటీ ఈ అవార్డులను ఎంపిక చేసింది.

# త్వరలో రివర్స్ మైగ్రేషన్‌కూడా సాధ్యమే

**మొదటిపేజీ తరువాయి**

ప్రగతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారన్నారు. సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ– అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన 'రైసినా డైలాగ్' సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంతో కలిసి ముందుకెళు న్నట్లు చెప్పారు. ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందే. డిప్లమసీ, ప్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోంది. మన దేశం భవిష్యత్‌లో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారు. ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధులు పెరుగుతున్నారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5శాతమే ఉంది. 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని చెబుతున్నా. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉంది. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం. విభిన్నంగా ఆలోచించే వారికోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నాం. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్ సిటీలు కూడా నిర్మిస్తున్నాం. భవిష్యత్‌లో ఆరోగ్య రంగంలో పెను మార్పులు వస్తాయి. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఐటీ రంగం నుండి గ్రీన్ ఎనర్జీ వరకు, జనాభా విధానం నుండి ఏఐ వరకు భవిష్యత్ భారత్ ఎలా ఉండబోతోందో తన విజన్‌ను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ డిప్లొమాట్లు భారతీయులేనని చంద్రబాబు కొనియాడారు. ఎక్కడికి వెళ్లినా స్థానిక సంస్కృతులతో కలిసిపోవడంలో భారతీయులకు మించిన వారు లేరన్నారు. నవ్యాంధ్రను డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. భారత్ ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ సాధిస్తోందని, భవిష్యత్తులో దేశం విద్యుత్తును ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఏఐ , క్వాంటం ఏఐ ఆల్గారిథమ్స్ రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి నిదర్శనంగా ఇటీవల శిక్షణ కోసం పిలుపునిస్తే 50 వేల మంది యువత రిజిస్టర్ చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. దేశం ఎదుర్కోబోతున్న 'ఏజింగ్' అంటే వృద్ధాప్య జనాభా సమస్యపై చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన తాను, ఇప్పుడు భవిష్యత్ ప్రమాదాన్ని గుర్తించి 'జనాభా నిర్వహణ' గురించి మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఏపీలో ఫెర్టిలిటీ రేటును 1.5 నుండి 2.1కు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు. మూడో బిడ్డ పుడితే రూ. 25 వేల ఆర్థిక సాయంతో పాటు, ప్రతి నెలా రూ. 1,000 అందించాలని నిర్ణయించాం అన్నారు. తల్లిదండ్రులకు ప్రోత్సాహకంగా చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలపై ఆలోచన చేస్తున్నాం. గతంలో భారతదేశంలో ఉన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దేశానికి పెద్ద ఆస్తి అని, ప్రస్తుతం మైక్రో ఫ్యామిలీల వల్ల వస్తున్న మార్పులపై ప్రజల దృక్పథం మారాలని ఆయన పిలుపునిచ్చారు.

# అభివృద్ధికి, ఆదాయ లెక్కలకు పొంతనేదీ

**ఆందోళనకరంగా ఎపి ఆర్థికస్థితి**

**తప్పుడు లెక్కలతోతప్పదోవ పట్టించే యత్నం**

**ఎక్స్ వేదికగా పయ్యావుల కేశవ్‌పై బొత్స ఆగ్రహం**



అమరావతి,**మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్)**

ఏపీలో ఆందోళనకరమైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోందని, కల్పిత జీఎస్‌డీపీ గణాంకాలతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రచారం చేస్తున్నారంటూ కాగ్ లెక్కలను మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ బహిర్గతం చేశారు. తప్పుడు లెక్కలపై బొత్స మండిపడ్డారు.

ఈ మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ కౌంటరిచ్చారు. మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి.. కాగ్ రిపోర్టు డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేయలేక పోతున్నానని చెప్పడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఈ మేరకు విపక్షనేత బొత్స సత్యనారాయణ ఎక్స్ వేదికగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌పై విమర్శలు గుప్పించారు. రాష్ట్రం ప్రస్తుతం ఒక ఆందోళనకర మైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాల్లో అది స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, మీ ప్రభుత్వం కల్పితమైన గణాంకాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న తప్పుడు అభిప్రాయాన్ని కల్పిస్తోంది. వృద్ధిలో ఈ సంవత్సరం రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలలో 3వ స్థానంలో ఉందని మీ ప్రభుత్వం చెప్పుకుంటోంది. అయితే మీ ప్రభుత్వం తరపున మీరు ఇస్తున్న అంకెలు, గణాంకాలు ఏ స్వతంత్ర సంస్థ విడుదల చేసినవి కావు. ఇవన్నీ చంద్రబాబు కార్యాలయం తయారు చేసిన గణాంకాలు, కాకిలెక్కలు. ఈ గణాంకాలు నిజమైతే, అదే స్థాయిలో ప్రభుత్వ ఆదాయాల్లో కూడా వృద్ధి కనిపించాలి. ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి 9 నెలలకు సంబంధించి విడుదలచేసిన గణాంకాలు చూస్తే ఈ విషయం చాలా స్పష్టంగా వెల్లడి అవుతోంది. మీరు చెప్పుకుంటున్నట్టుగా 'విజనరీ నాయకత్వం' కింద తయారుచేసిన కల్పిత గణాంకాల వల్ల మాత్రమే ఇది సాధ్యమైంది. దీంతోపాటు ఈ ఆర్థిక సంవత్సరపు మొదటి 9 నెలలకు సంబంధించి 23 రాష్ట్రాలకు వచ్చిన ఆదాయాలకు సంబంధించిన ఖాతాలనుకూడా అంఉ అప్‌లోడ్ చేసింది. ఆ రాష్ట్రాలతో పోల్చి చూస్తే పన్ను ఆదాయ వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని తెలుస్తోంది. 23 రాష్ట్రాలలో పన్ను ఆదాయ వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానంలో ఉంది ? అంటే కిందనుంచి రెండవ స్థానం. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయం అదే కాలంలో 9.64? పెరిగింది, కానీ ఆంధ్రప్రదేశ్ పన్ను ఆదాయాలు కేవలం 1.97శాతం మాత్రమే పెరిగాయి. కానీ, మీరు ఆర్థిక రంగంలో ఆంధ్రప్రదేశ్ పనితీరు కేంద్ర ప్రభుత్వాన్ని కూడా మించి ఉందని గొప్పలు చెప్పుకుంటున్నారు. బాధ్యత గల విపక్షంగా వాస్తవాలను మేం శాసన మండలిలో ప్రస్తావించినప్పుడు, రాష్ట్రం చూపుతున్న ఈ నిరాశాజనక ఆర్థిక పనితీరుపై ఒక ఆర్థిక మంత్రిగా మీరు ఆత్మపరిశీలన చేసుకోకుండా, మేం సభద్వారా ప్రజలముందు ఉంచిన ఈ గణాంకాలను ఎగతాళి చేస్తూ, వ్యంగ్యంతో వ్యాఖ్యలు చేయడం నిజంగా దురదృష్టకరం. ఇప్పుడు మేము జతపరిచిన అన్ని పత్రాలను మీరు పూర్తిగా పరిశీలించి, మేము చేసిన ఆరోపణలను ఖండించగలరా? అని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను. బాధ్యతగల పదవిలో ఉన్న వ్యక్తిగా మీరు ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని పోస్టులో పేర్కొన్నారు.

# గల్ఫ్‌కు సారీ

**మొదటిపేజీ తరువాయి**

ఇరాన్ ప్రజలను ఉద్దేశించి అధ్యక్షుడు ఒక టీవీ ఛానల్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై ఇక ఎలాంటి దాడులు జరగబోవని పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. అయితే పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు."ఇరాన్ దాడికి గురైన పొరుగు దేశాలకు నా తరఫున, ఇరాన్ ప్రజల తరఫున క్షమాపణలు చెబుతున్నాను. గల్ఫ్ దేశాలపై ఇక దాడులు జరగవు. ఇరాన్‌పై ఆ దేశాలు దాడి చేయకపోతే తాము కూడా ఎలాంటి క్షిపణులు ప్రయోగించకూడదని తాత్కాలిక నాయకత్వ మండలి నిర్ణయించింది" అని ఇరాన్ స్టేట్ టీవీలో ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.పొరుగు దేశాలపై దాడులు చేయడం తమ ఉద్దేశం కానేకాదని అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రం కాకూడదనే ఉద్దేశంతో గల్ఫ్ దేశాలపై దాడులు చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఇరాన్ లొంగిపోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై కూడా పెజెష్కియాన్ స్పందించారు. టెహ్రాన్ లొంగిపోయే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇరాన్ లేదా ఇరాన్ ప్రజలు లొంగిపోవాలనే వారి కలలను వారు సమాధి చేసుకోవాలని వ్యాఖ్యానించారు.

# వీడిన కల్తీ పాల మిస్టరీ

**మొదటిపేజీ తరువాయి**

మరణించినట్లు అధికారులు వెల్లడించారు. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన అడ్డాల గణెళిశ్వరరావు 'వరలక్ష్మి పాల కేంద్రం' పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాలను నిల్వ చేసే ఫ్రీజర్ లీక్ అవ్వడంతో, ఆ ప్రదేశంలో ఎం–సీల్ తో అతికించాడు. అయితే, గత నెల 15వ తేదీన పాల కేంద్రంలోని పాలు చేదుగా ఉన్నాయని కొంతమంది ఖాతాదారులు ఫిర్యాదు చేసినప్పటికీ, వ్యాపారి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మరుసటి రోజు కూడా అవే పాలను రాజమండ్రిలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేశాడు. ఫ్రీజర్ నుంచి లీక్ అయిన రసాయనాలు పాలలో కలవడం వల్లే అవి విషతుల్యంగా మారినట్టు దర్యాప్తులో తేలింది. పోలీసులు అక్కడ ఉన్న ఫ్రిజర్‌తో పాటు ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపగా ఈ షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. గత నెల 16న ఈ కల్తీ పాలు సేవించి అస్వస్థతకు గురైన 20 మందిలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు. మిగిలిన 10 మంది ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దారుణానికి బాధ్యుడైన అడ్డాల గణెళిశ్వరరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆయనపై 9 కేసులు నమోదయ్యాయి. డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది.

# మత్తు పదార్థాలపై ఉక్కుపాదం..

**- రాయచోటి, మరియు మదనపల్లి రూరల్ (అంగళ్ళు) ప్రాంతాల్లో భారీ కార్డన్ & సెర్చ్ ఆపరేషన్..**

**- పోలీసుల 'వజ్రప్రహార్' డ్రోన్ల నిఘాలో రాయచోటి, మదనపల్లి..! - నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరిక..**

**- 10 ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు సరైన పత్రాలు లేని పలు వాహనాల సీజ్.. - జిల్లా ఎస్పీ ఆదేశాలతో వేకువ జామున ఎటాక్..**









**ఏపీ బ్యూరో, మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -**

**మదనపల్లి :-** మదనపల్లి రూరల్ /రాయచోటి ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా మెరుపు దాడులు నిర్వహించారు. పలు ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. సరిగా పత్రాలు లేని పలు వాహనాలను ఏకధాటిగా సీట్ చేశారు. రాయచోటి పట్టణం మరియు మదనపల్లి రూరల్ (అంగళ్ళు) ప్రాంతాల్లో శనివారం వేకువ జామున నుండే భారీ కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.

**అధునాతన డ్రోన్లతో పర్యవేక్షణ..**

నేరగాళ్ల కదలికలను కనిపెట్టేందుకు మరియు మారుమూల ప్రాంతాలను తనిఖీ చేసేందుకు ఈ ఆపరేషన్‌లో అధునాతన డ్రోన్ కెమెరాలను ఉపయోగించారు. ఖాళీ భవనాలు, నిర్మానుష్య ప్రదేశాలను డ్రోన్ల ద్వారా క్షుణ్ణంగా వీడియో రికార్డింగ్ చేస్తూ తనిఖీలు చేపట్టారు.

**రాయచోటి లోని పలు ఇళ్లల్లో విస్తృత సోదాలు..**

రాయచోటిలో డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ నేతృత్వంలో పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో విస్తృత సోదాలు చేపట్టారు. అనుమానితులు ఎవరైనా తటస్థ పడితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కృష్ణమోహన్ తెలిపారు. ఆరు నెలలకు ముందు రాయచోటిలో పట్టుబడ్డ ఉగ్రవాదుల ఆట కట్టించామని తమిళనాడు ఉగ్రవాద నిరోధక దళం (ఏటీఎస్) ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను జూన్ 30 2025న అరెస్టు చేయడం జరిగిందని అబూబకర్ సిద్దిక్, మహమ్మద్ ఆలీ అనే వ్యక్తులు అల్ ఉమ్మా సంస్థతో సంబంధాలు కలిగి ఉండి, నకిలీ గుర్తింపులతో నివాసముంటూ, పేలుడు పదార్థాలను కలిగి ఉన్నట్లు పోలీసులు గుర్తించామని రాయచోటి వాసులకు విజ్ఞప్తి చేస్తున్నామని అనుమానితులు ఎవరైనా తచ్చాడుతూ కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత రాయచోటి వాసులపై ఉందని కృష్ణమోహన్ తెలిపారు.

**రవి నాయక్ పర్యవేక్షణలో ఏకధాటిగా దాడి..**

మదనపల్లి రూరల్ పరిధిలో సీఐ రవి నాయక్ పర్యవేక్షణలో వేకువజామునే ఏకధాటిగా దాడులు చేపట్టారు. ముదివేడు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. పలువురు సీఐలు, ఎస్ఐలు, మహిళా పోలీసులు మరియు హోంగార్డులతో కలిపి మొత్తం 10 ప్రత్యేక బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

**కీలక చర్యలు - వాహనాల సీజ్..**

తనిఖీల్లో భాగంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలను, ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. పాత నేరస్థులు, అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి వారి ప్రస్తుత కార్యకలాపాలపై ఆరా తీశారు. ముఖ్యంగా యువతను పట్టిపీడిస్తున్న గంజాయి, డ్రగ్స్, కూల్ - లిప్స్ మరియు నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు. "కూల్-లిప్స్ వంటివి యువతను నికోటిన్ బానిసలుగా మారుస్తున్నాయని ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టాలను ప్రయోగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

**ప్రజా చైతన్యం - ప్రతిజ్ఞ..**

ఈ సందర్భంగా ప్రజలకు మత్తు పదార్థాల హానిపై పోలీసులు అవగాహన కల్పించారు. గోడ పత్రికలను అతికించి, ప్రజలందరితో "నాశముక్త్ భారత్ అభియాన్" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులు, అన్నమయ్య జిల్లా ఈగల్ టీమ్ సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు.

**ప్రజలకు విన్నపం..**

మీ ప్రాంతంలో ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా లేదా మత్తు పదార్థాల విక్రయాల గురించి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అలా చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.

అత్యవసర సహాయం కోసం - డయల్ - 112

మత్తు పదార్థాల సమాచారం కోసం (ఈగల్ టోల్ ఫ్రీ): 1972 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిరంతరం ఇలాంటి ఆపరేషన్లు కొనసాగుతాయని అన్నమయ్య జిల్లా పోలీసులు హెచ్చరించారు..

## నేడు వైసీపీ నాయకులు గంగయ్య భార్య బుజ్జమ్మ అంత్యక్రియలు



**రామకుప్పం, మార్చి 7, (రిపబ్లిక్ న్యూస్):** మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణరాజపురం గంగయ్య భార్య బుజ్జమ్మ అనారోగ్యంతో శనివారం అకాల మరణం చెందారు. నేడు (ఆదివారం మధ్యాహ్నం 1-00 గంటలకు) బుజ్జమ్మ అంత్యక్రియలు స్వగ్రామం కృష్ణరాజ పురం నందు నిర్వహించబడును. కావున మండలంలోని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ హాజరై అంత్య క్రియల్లో పాల్గొని గంగయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి బుజ్జమ్మ ఆత్మ శాంతి కలగజేయాలని రామకుప్పం మండలం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బాబురెడ్డి కోరారు.

## ఖమ్మం బాలికల పట్ల అసభ్య ప్రవర్తన టీచర్కు దేహశుద్ధి చేసిన పిల్లలతల్లిదండ్రులు



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ఖమ్మంలోని ఖాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బాలికలను వేధిస్తున్నాడన్న ఆరోపణలతో హిందీ ఉపాధ్యా యుడు అర్షద్ పాషాపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహంతో దాడి చేశారు. పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు అతడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. వన్ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు

## అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 07 రిపబ్లిక్ న్యూస్**

గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పరిష్కరించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిపాలన భవనంలో ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయాల నందు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం కావడంతో గ్రామీణ ప్రాంతాలందు ముఖ్యంగా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అంతేకాకుండా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి అధికారి సమస్యల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలని ఆ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పనులపై మండల స్థాయిలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు కూలీలు వలసలు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం పంచాయతీల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి ,ఎంపీడీవో లీలా మాధవి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల రామచంద్రయ్య ,పూల చంద్రమౌళి, ముని వెంకటప్ప, మనీ, కళ్యాణ్ ,విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో జిల్లా జడ్జి అరుణ సారిక



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 07 రిపబ్లిక్ న్యూస్**

చిత్తూరు జిల్లా జడ్జి అరుణ సారిక చౌడేపల్లి మండలంలోని పలు దేవాలయాలను సందర్శించారు తొలుత స్థానిక శివాలయం అదేవిధంగా శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాలను సందర్శించారు. శివాలయంలో అర్చకులు బోయకొండలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరములు న్యాయమూర్తిని సాదరంగా ఆహ్వానించి స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ఆయా ఆలయాలలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు.

## అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులపై

# కొనసాగుతున్న విజిలెన్స్ దాడులు..

**రూ.5.56 లక్షల ధాన్యం స్వాధీనం**

**కొందరు అధికారులు అక్రమార్కులకు వంతపాడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారనే ఆరోపణలు..**






**ఏపీ బ్యూరో, మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -**

**మదనపల్లి :-** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించడానికి రైస్ మిల్లు యజమానులు మరియు ఇతర వ్యాపారులు నిల్వ చేస్తున్నారు. పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం పెద్దోళ్ల జేబులు నింపుతున్నాయి. ప్రతి రోజు టన్నులకొద్ది రేషన్‌బియ్యం అక్రమ రవాణా చేస్తూ అక్రమార్కులు కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ఈ దందాను కట్టడి చేయాల్సిన అధికారులు అక్రమార్కులకు వంతపాడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. మదనపల్లె, పీలేరు పరిధిలో గల రైస్ మిల్లులపై కడప రీజినల్ విజిలెన్స్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. ఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆదేశాల మేరకు మూడు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో తిరుమల, వంశీకృష్ణ రైస్ మిల్లులతో పాటు దేవేంద్ర ట్రేడర్స్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 262 బస్తాల రేషన్ బియ్యం, రాగులు, జొన్నలను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.5,56,030 గా అధికారులు నిర్ధారించారు. తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, పాలిష్ చేసి సూపర్ ఫైన్ బియ్యంగా మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలపై నాలుగు క్రిమినల్ కేసులు నమోదు చేసి, తదుపరి చర్యల కోసం సిఫార్సు చేశారు. పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు శివన్న, శ్రీనివాసరెడ్డి మరియు పౌర సరఫరా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించినా, విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి..**

రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న రైస్‌మిల్లుల నిర్వాహకులు, వ్యాపారులు వాటిని నూకగా మార్చుతున్నారు. నూకగా మార్చితే ఎవరికీ అనుమానం రాదనేది వ్యాపారుల ఎత్తుగడ. దీంతో టన్నులకొద్ది రేషన్ బియ్యాన్ని నూకగా మార్చి కొత్తదారుల్లో అక్రమ దందా చేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో కొందరు వ్యాపారులు యథేచ్ఛగా రేషన్‌బియ్యం తక్కువ ధరకు కొంటూ ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. వీరు కూడా ఆ బియ్యాన్ని నూకగా మార్చి విక్రయిస్తున్నారు..





## విలేజ్ సర్వేర్లపై వివక్ష ఆపాలి - డిమాండ్లు పరిష్కరించాలి

**కలెక్టర్ కార్యాలయం వద్ద సర్వేర్ల ఆందోళనకు సీఐటీయూ మద్దతు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 7)**

విలేజ్ సర్వేర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వారిపై జరుగుతున్న వివక్షను నిలిపివేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధన కోసం విలేజ్ సర్వేర్లు కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆయన తెలిపారు.విలేజ్ సర్వేర్ల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ఓంకార్, రుద్ర గౌడ్, రామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో అంజిబాబు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో సర్వేర్లతో పాటు ఇతర విభాగాల్లో




పనిచేస్తున్న ఉద్యోగులకు ఐదు సంవత్సరాల సేవ పూర్తయిన తరువాత రెగ్యులరైజేషన్ చేసి ప్రమోషన్లు కల్పిస్తూ వేతనాలు పెంచుతున్నారని చెప్పారు. అయితే అదే వ్యవస్థలో పనిచేస్తున్న విలేజ్ సర్వేర్లకు మాత్రం ఇప్పటికీ ఆ ప్రయోజనాలు అందకపోవడం అన్యాయమని విమర్శించారు.విలేజ్ సర్వేర్లకు గ్రేడ్1 ప్రమోషన్లు ఇవ్వడంతో పాటు సమాన పనికి సమాన వేతనం సూత్రం ప్రకారం రూ.34,580 బేసిక్ వేతనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళన చేస్తున్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మధుబాబు, రాష్ట్ర కార్యదర్శి మహేష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు వినయ్ కుమార్ గౌడ్, దేవేంద్ర నాయక్‌లను ప్రభుత్వం సస్పెండ్ చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. వారిపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.విలేజ్ సర్వేర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని అంజిబాబు స్పష్టం చేశారు.

# అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలి

**10 లోపు వేతనాల పెంపు ప్రకటన చేయాల్సిందే - లేకుంటే ... 11 నుంచి దశల వారీ ఆందోళనలు**

**ఉద్యమంపై ప్రభుత్వ నిర్బంధం ఖండించండి -ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్**




**అనంతపురం క్లాక్ టవర్, మార్చి 07,( రిపబ్లిక్ న్యూస్ ):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీల వేతనాల పెంచాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పేర్కొంది. 2019 నుండి ఒక రూపాయి కూడా వేతనం పెంచలేదని, ధరలు 300 శాతం పైగా పెరిగినా.. వీరి న్యాయమైన ఉద్యమంపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10 లోపు వేతనాల పెంపు ప్రకటించాలని, సమాన పనికి సమాన వేతనం, గుజరాత్ హైకోర్టు తీర్పు అమలు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇటీవల విజయవాడలో చేపట్టిన మహాధర్నాకు రానివ్వకుండా అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్బంధం ప్రకటించడాన్ని తప్పుపట్టారు. నగరంలో ఎన్జీవో హోం నందు శనివారం సిఐటియు, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్. నాగేంద్ర కుమార్, రమాదేవి,విలేకరుల సమావేశం నిర్వహించారు.

**పోలీసులు టెంటుపై దాడి చేయడం దుర్మగమైన చర్య**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడిలు చేపట్టిన ఉద్యమంపై ప్రభుత్వం కనీసం చర్యలకు పిలవకపోవడంతోనే అనివార్యంగా రాత్రిపూట అంగన్వాడీలు టెంట్లలోనే నిద్ర పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాత్రి సమయంలో పోలీసులు వచ్చి టెంటు పై దాడి చేయడం దుర్మగమైన చర్య అని,పోలీసులు అంగన్వాడీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ నేల 10లోగా అంగన్వాడీలకు వేతనాలు పెంచుతూ ప్రకటన చేయాలని, చేయలేని పక్షంలో ఈనెల 11న నియోజకవర్గ కేంద్రాల్లో నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

**మహా ధర్నాకు పోలీసులు అడుగడుగునా ఆటంకాలు**

విజయవాడలో అంగన్వాడి మహా ధర్నాకు పోలీసులు అడుగడుగునా ఆటంకాలు సృష్టించారని, ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారని మండిపడ్డారు. మగ పోలీసులు మహిళలని కూడా చూడకుండా బూట్లతో తొక్కారని, ప్రతి మహిళను కనీసం అరడజను మంది పోలీసులు ఒకేసారి చేతులు విరిచి వ్యాన్లోకి కుక్కారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వాష్ రూమ్ కి వెళ్తున్న వారిని కూడా ఇబ్బందులను కలిగించారన్నారు. ప్రతి ఒక్క అంగన్వాడీ మహిళ నొప్పులు భరించలేక హాహాకారాలు చేసినా కూడా పోలీసులు వదిలి పెట్టలేదని ఆగ్రహించారు. అనేక మందిని చెప్పులు, సెల్ఫోన్లు, బ్యాగులు ఇవేవి తీసుకోనువ్వకుండా మహిళలు అని చూడకుండా మగ పోలీసులు విచక్షణా రహితంగా ఈడ్చుకెళ్లారని తెలిపారు. పోలీసులు పిన్నులతో గుచ్చారని, మహిళల పైన తాళ్ళు వేసి... ముసుగు గుడ్డ కప్పి బలవంతంగా వ్యాన్లలో కుక్కారని మండిపడ్డారు. ఈ సమయంలో అంగన్వాడీల యూనియన్ రాష్ట్ర నాయకులు జి.బేబిరాణి చేయి విరిగిందన్నారు. దాదాపు వేయి మందిని అక్రమంగా అరెస్ట్ చేసి సుమారు 100 కిలోమీటర్ల దూరం పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లారని తీవ్రంగా విమర్శించారు. మహిళలను కాల కృత్యాలు తీర్చుకోనీయకుండా ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు పోలీసు వ్యాన్లలో తిప్పారని, తిరిగి వెనక్కు తీసుకురాకుండా పోలీస్ స్టేషన్ల వద్దే వదిలేశారని డబ్బులు, బస్సులు అందుబాటులో లేక తమ ప్రాంతాలకు చేరడానికి నానా బాధలు పడాల్సి వచ్చిందని చెప్పారు. పోలీసు నిర్బంధాన్ని ప్రజాతంత్ర అభ్యుదయ వాదులు, లౌకిక వాదులందరూ తీవ్రంగా ఖండించాలని ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో జరగబోయే పోరాటాలకు ప్రజా మద్దతు కావాలని కోరారు. అంగన్వాడీల 10 డిమాండ్లలలో 9 డిమాండ్లు పరిష్కరించామని శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి శాసన మండలిలో చేసిన ప్రకటన చేయడం 100 శాతం అబద్ధమని తెలిపారు.

**సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు కావడం లేదు**

ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం మూడు జీఓలు ఇచ్చినప్పటికీ... అవి పూర్తి స్థాయిలో అమలు కాలేదని తెలిపారు. 2019 నుంచి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, టీచర్లు. హెల్పర్లు, మినీ కార్మికులకు 2024 జూన్ నుంచి జీతాలు పెంచుతామని ప్రభుత్వం యూనియన్లతో ఒప్పందం చేసుకున్నప్పటికీ... నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. మినీసెంటర్లుకు సంబంధించి ఇంకా 1,800 సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు కావడం లేదని తెలిపారు. మంత్రులు, అధికారులను అనేక సార్లు కలిసినా ఫలితం లేనందున మహాధర్నా చేపట్టాల్సి వచ్చిందని, ఈ సందర్భంగా ప్రభుత్వం మార్చి 9, 10 తేదీల్లో చర్చలకు పిలిచి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశల వారీగా తమ ఆందోళనలకు సిద్ధం కావాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు నేతలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్వి నాయుడు, నాగమణి,యూనియన్ నాయకులు కాత్యాయని, షాహిన, సరళ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు యోగాతో ప్రోత్సాహం

**చిన్నతనం నుంచే బాలికలను యోగ సాధన వైపు దారితీస్తే భవిష్యత్తులో రాణిస్తారు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శమంతకమణి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 7)** మహిళా సాధికారతకు పెద్దపీట వేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శమంతకమణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి ఉమెన్స్ యోగ ప్రీమియర్ లీగ్ పోటీలను ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా శమంతకమణి మాట్లాడుతూ చిన్నతనం నుంచే బాలికలను యోగ సాధన వైపు ప్రోత్సహిస్తే వారు ఒత్తిడిని అధిగమించి తమకు ఇష్టమైన రంగాల్లో రాణించి దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకుంటారని తెలిపారు.

అనంతరం జిల్లా యోగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. ముంతాజ్ బేగం, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా నుంచి అనేక మంది బాలికలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చారని చెప్పారు. క్రమశిక్షణతో సాధన చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని యోగా క్రీడాకారులు నిరూపించారని పేర్కొన్నారు. బాలికలతో పాటు మహిళలను ప్రోత్సహించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యోగా రంగంలో విశిష్ట సేవలు అందించిన మహిళా శిక్షకులను ఘనంగా సత్కరించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా సుమారు 170 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు.

కార్యక్రమంలో జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు అవినాష్ శెట్టి, కార్యదర్శి మునిస్వామి, సభ్యులు గంగాధర్, లాలన ప్రియ, నివేదిత, అక్బర్, శిక్షావలి, విజేతతో పాటు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బేతంచర్ల ఎంపీపీ మరియు వైసిపి మండల కన్వీనర్



**బేతంచెర్ల ప్రతినిధి, మార్చి 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శనివారం రోజున బేతంచెర్ల మండల పరిధిలోని నాగమళ్ళకుంట గ్రామానికి చెందిన రాతి మిద్దె వెంకట రాముడు భార్య మహాదేవి దంపతుల కుమారుడు అశోక్ కుమార్ & అశ్విని వీరి వివాహం నాగమళ్ళకుంట గ్రామంలో జరిగినది, ఈ వివాహానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మరియుమండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వరరెడ్డి, వైసిపి నాయకులు బొల్లవరం శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎద్దులన్న , టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, నాగమల్లకుంట గ్రామ వైసిపి నాయకులు జయరామ్ రెడ్డి , మహేష్, ఈశ్వరయ్య, వెంకట రాముడు, తరుణ్, కృష్ణమూర్తి, సురేంద్ర తదితరులు వివాహానికి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు

# కాల్వ గ్రామానికి చెందిన రైతులను విద్యాన శాఖ ద్వారా అనంతపురం జిల్లాలో నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన -రైతు విజ్ఞత యాత్ర



**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శనివారం రోజుఓర్వకల్లు మండలం, కాల్వ గ్రామానికి చెందిన ఉద్యాన రైతులను ఉద్యాన శాఖ ద్వారా అనంతపురం జిల్లాలో నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించడానికి విజ్ఞాన యాత్రకు తీసుకు వెళ్లడం జరిగింది. ఈ యాత్ర ద్వారా రైతులకు ఉద్యాన పంటలలో నూతన పద్ధతులైన షెడ్ నెట్లు, సోలార్ పాలి డ్రైయర్లు, ఫారం పండ్లు మామిడి లో ఫ్రూట్ కవర్లు, టమాట లో ట్రెల్లీల పద్ధతి, అరటిలో గెల కవర్ల వాడకం వంటి నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. మరియు నూతన పంటలైన అవకాడో, పనస వంటి పంటలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ యాత్ర రెండు రోజుల పాటు జరుగుతుంది. ఈ యాత్ర లో కాల్వ గ్రామానికి చెందిన 25 మంది రైతులు, ఉద్యాన అధికారి, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి సహాయం అందించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



**కల్లూరు ప్రతినిధి, మార్చి 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శనివారం రోజునకల్లూరు అర్బన్ : 19వార్డు గణేష్ నగర్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీకి చెందిన రంగన్న-లక్ష్మీదేవి దంపతుల ఇంటిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటన గురించి తెలుసుకున్న కాటసాని రామభూపాల్ రెడ్డి బాధితులను పరామర్శించి, వారికి అవసరమైన నిత్యవసర వస్తువులు, బియ్యం,వారి జీవనాధారమైన 5500/-విలువ గల ఇస్త్రీ పెట్టె,గ్యాస్ స్టవ్,మరియు వంట సామాగ్రిలు వార్డు నాయకుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కష్టకాలంలో తాము వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో 19 వ వార్డు నాయకులు బెల్లం మహేశ్వర రెడ్డి, నల్లబోలు గోపాల్ రెడ్డి , సంతోష్, లక్ష్మీపతి, సుభాషిని రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి ,బాలస్వామి గారు, శ్రీనివాస యాదవ్, వెంకటరమణ ,28వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి , అక్కిమి హనుమంత రెడ్డి ,సిల్వర్ ఫ్యాక్టరీ రాము యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# నాగమల్లకుంట గ్రామంలో నూతన పైప్ లైన్ ఏర్పాటును పరిశీలించిన బేతంచర్లఎంపీపీ





**బేతంచర్ల ప్రతినిధి, మార్చి 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** బేతంచెర్ల మండలంలోని నాగమల్లకుంట గ్రామంలో సుమారు 25 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్ దెబ్బతిని తరచూ మరమ్మత్తులకు గురవుతూ తాగునీటి సమస్య వస్తుండడంతో రెండు లక్షల రూపాయల మండల నిధులతో నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు చేసారు తద్వారా రానున్న రోజుల్లో నీటిసమస్య రాకుండా పరిష్కారం జరిగిందని బేతంచెర్లఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి తెలిపారు. అలాగే గత గురువారం గ్రామానికి చేరిన గోరుకల్లు నీటిని నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా సరఫరా చేయటం ద్వారా తాగునీటి సమస్య మరింత పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలమ్మ బొల్లవరం శ్రీనాథ్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

**జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - యుజెఎఫ్ నాయకులు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 7)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా కర్నూలు నగరంలోని కల్లూరు ఆదిత్య పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) జిల్లా కమిటీ అధ్యక్షుడు గిలిగిత్త విజయ్ కుమార్, కార్యదర్శి ఉమ్మల రాజశేఖర్ తెలిపారు. ప్రజా సేవే లక్ష్యం ప్రజా ఆరోగ్యం మా నినాదంతో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలకపల్లి నరసింహయ్య గ్రంథాలయం ముజఫర్ నగర్, ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కల్లూరు, జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) సంస్థలు సహకారం అందిస్తున్నాయని తెలిపారు. కర్నూలు జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ కె.జి. గంగాధర్ రెడ్డి, ఆదిత్య పాఠశాల డైరెక్టర్ వాసుదేవయ్యల సంయుక్త సహకారంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

శిబిరంలో మెడికవర్, శాంతిరామ్, శ్రీ వెంకట సాయి డెంటల్ క్లినిక్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు, సిబ్బంది పాల్గొని బీపీ, షుగర్, ఈసీజీ, కంటి మరియు దంత సమస్యలపై ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున కర్నూలు, కల్లూరు ప్రాంతాల జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు మరియు ప్రజలు ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యుజెఎఫ్ జిల్లా నాయకులు కోరారు.

# ఆదోనిలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 7)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదోని పట్టణంలో ముందస్తుగా మహిళలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. శనివారం ఆదోని పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆర్.పి.లు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ఒకరికి ఒకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.
ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి గుడిసె ఆది



కృష్ణమ్మ మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. “మహిళ అంటే శక్తిడ మహిళ అంటే సాహసండ మహిళ అంటే సృష్టి” అని పేర్కొంటూ కుటుంబానికి ధైర్యంగా, సమాజానికి దారిదీపంగా, దేశానికి బలంగా నిలిచే ప్రతి మహిళకు మనస్ఫూర్తిగా వందనాలు తెలిపారు.
ప్రతి రంగంలో తమ ప్రతిభతో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న మహిళలందరికీ హృదయపూర్వక అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల గౌరవం, భద్రత, సమాన హక్కులు కలిగిన సమాజం కోసం అందరూ కలిసి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆర్.పి.లు, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక భరోసా.. ముఖ్యమంత్రి సహాయ నిధి

**సోమయాజుల పల్లెలో ప్రాణాంతక వ్యాధితో మంచం పట్టిన యువతి**

**ఆపరేషన్ కోసం రూ 15 లక్షల మేర అవసరం**

**లబోదిబోమంటున్న కుటుంబ సభ్యులు**

**అండగా నిలిచిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**వైద్య ఖర్చులకోసం రూ. 8 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే**

**బండి ఆత్మకూరు, మార్చి 7, (రిపబ్లిక్ న్యూస్):-** ఎంతో మంది నిరుపేదలు తీవ్రమైన, ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడి ఖరీదైన వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితులు ఉన్నాయి. అలాంటి బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తు అంటగా నిలుస్తోంది. వివరాల్లోకి వెళితే బండి ఆత్మకూరు మండల పరిధిలోని సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన మీనిగే నాగ శేషులు, నాగ లక్ష్మమ్మల రెండో కుమార్తె సుకన్య ప్రాణాంతకమైన వ్యాధితో మంచం పట్టింది. వారి స్తోమత మేరకు నంద్యాల, కర్నూలు, హైదరాబాదు వంటి ఆసుపత్రిలలో చికిత్స చేయించినప్పటికీ జబ్బు నయం కాలేదు. ఆమెకు మెరుగైన వైద్యం చేయించేందుకు ఇబ్బందులు



**బాధితులకు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న టిడిపి నాయకులు చెన్నారెడ్డి, ఈశ్వర్ రెడ్డి**

పడుతున్నారు. ఆమెకు తగిన ఆపరేషన్ చేయాలంటే సుమారు రూ. 15 లక్షలకు పైగా ఖర్చవుతుందని హైదరాబాదులోని వైద్యులు సూచించినట్లు బాధితులు తెలిపారు. అయితే ఇప్పటికే సుకన్య తండ్రి నాగశేషులు అనారోగ్యం కారణం చేత గత ఆరు సంవత్సరాల క్రితమే మృతి చెందడంతో సుకన్య తల్లి నాగలక్ష్మమ్మనే ఒకవైపు పిల్లలను పోషించుకుంటూ మరోవైపు బిడ్డకు చికిత్స చేయిస్తుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అంత పెద్ద మొత్తంలో ఖరీదైన మెరుగైన వైద్యం చేయించకపోవడంతో సుకన్య తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఈ క్రమంలో స్థానిక టిడిపి నాయకులు ఓంకారం దేవస్థానం చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ఆయన సోదరుడు అల్లే ఈశ్వర్ రెడ్డిలు సుకన్య తీవ్రమైన అనారోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఆయన తనవంతు బాధ్యతగా ఆ యువతి తీవ్రమైన ప్రాణాంతకమైన వ్యాధి బాధపడుతున్న విషయాన్ని, చేయాల్సిన ఖరీదైన వైద్యం గురించి ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి వెంటనే (సీఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆమె చికిత్స కోసం రూ 8 లక్షలు మంజూరు చేస్తూ ఎల్ఓసి జారీ చేశారు. వెంటనే మంజూరు పత్రాన్ని స్థానిక టిడిపి నాయకుల చేతుల మీదుగా శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డ ప్రాణాలు కాపాడేందుకు ఆర్థిక భరోసా కల్పించి అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిలకు బాగోద్వేగంతో కూడిన కృతజ్ఞతలు తెలిపారు. బాధిత యువతి వైద్యం పట్ల ఎమ్మెల్యే చూపిన చొరవ, చేసిన కృషి పట్ల గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రచ్చకెక్కిన తంబళ్లపల్లి టీడీపీ రాజకీయం..

**- జి. శంకర్ కు ఇంచార్జ్ ఇస్తే తంబళ్లపల్లెలో వర్గపోరుకు ఆజ్యం పోసినట్లే..!**

**- ఆయనకు తప్ప ఏ నాయకుడికిచ్చినా కలిసి మెలసి పనిచేస్తాం..**

**- అమరావతిలో అధిష్టానం ముందు క్రియాశీలక నాయకుల శపథం..!**



**ఏపీ బ్యూరో, మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -**
**మదనపల్లి :-** తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలు మాజీ ఎమ్మెల్యే జి. శంకర్ యాదవ్ కు అప్పగిస్తే నియోజకవర్గం లో వర్గ పోరు తో తెలుగుదేశం పార్టీ ముక్కలవడం ఖాయమని శనివారం తంబళ్లపల్లి నియోజకవర్గంలోని 6 మండలాల క్రియాశీలక నాయకులు అధిష్టానం ముందు ఘాటుగా తమ గళం వినిపించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని 6 మండలాల నుండి సుమారు 250 మంది క్రియాశీలక టీడీపీ నాయకులు, అమరావతిలో మంత్రి అచ్చం నాయుడు, రాష్ట్ర టీడీపీ జాతీయ కార్యాలయ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు తో విడివిడిగా చర్చలు జరిపారు. సాక్షాత్తు నేటి ముఖ్యమంత్రి మీద నాడు అంగళ్ళు లో రాళ్ల దాడి జరిగినప్పుడు జి.శంకర్ ఎక్కడున్నాడని ఆ రోజు టీడీపీ నాయకులు, కార్యకర్తలే మా నాయకునికి అండగా నిలబడి వైకాపా దాడులను అడ్డుకున్నామన్నారు. అనంతరం వైకాపా నాయకులు మాపై దౌర్జన్యాలు, అక్రమ కేసులు, దాడులు చేసిన మమ్ములను ఎవరు పట్టించుకోలేదని జి. శంకర్ యాదవ్ బాధితులు వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని చెప్పారు. గత ఎన్నికల్లో పార్టీ టికెట్ అధిష్టానం నిరాకరించి నూతన వ్యక్తి జయచంద్రరెడ్డికి టికెట్ ఇస్తే వెనక ముందు చూడకుండా అధిష్టానం ఆదేశాలే శిరోధార్యంగా పనిచేసి గత ఎన్నికల్లో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి 48 వేల పై చిలుక మెజారిటీని పదివేలకు కుదించామని అధిష్టాన పెద్దల వద్ద వాపోయారు. ఆ ఎన్నికల్లో టీడీపీ పార్టీ అభ్యర్థిని ఓడించడానికి జి.శంకర్ మరియు ఆయన కొంతమంది అనుచరులు శాయ శక్తుల కృషి చేసేరని లేదంటే టీడీపీ అభ్యర్థి దాసరపల్లి జయచంద్రారెడ్డి గెలిచేవాడన్నారు. అలా పార్టీకి వెన్నుపోటు పొడిచిన జి.శంకర్ లాంటి వ్యక్తికి ఇంచార్జ్ బాధ్యతలిస్తే పార్టీ కోసం ప్రాణం పెట్టి పనిచేసిన మమ్మల్ని అవమానించినట్లేనని చెప్పారు. నేడు కూడా అధిష్టానం ఆదేశాలే మాకు శిరోధార్యమని జి.శంకర్ ను కాదని ఇంచార్జ్ బాధ్యతలు చివరికి పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే నిబద్ధత గల కార్యకర్తకిచ్చిన అందరిని కలుపుకొని పార్టీ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టి పనిచేస్తామని అధి నాయకులు ముందు ఆవేశంగా శపథం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గ నాయకుల ఆవేదన,సూచనలను ఆలకించిన అధిష్టానం శంకర్ ను కాకుండా ప్రత్యామ్నాయం ఎవరో మీరే చెప్పండని నాయకులను అడిగారు. నాయకులు ముక్తకంఠంతో మూకుమ్మడిగా జి. శంకర్ ను కాదని ఏ నాయకుడికి ఇచ్చిన మాకు సంతోషమేనని వారి వెంట నడవడానికి వర్గ విభేదాలు మరచి తంబళ్లపల్లెలో టీడీపీ కి పూర్వ వైభవం



తీసుకురావడానికి చేయి చేయి కలిపి పని చేస్తామని ఖరాఖండిగా చెప్పారు. నాయకుల ఫిర్యాదులను ఆలకించిన అధిష్టానం తంబళ్లపల్లి ఇంచార్జ్ బాధ్యతల విషయాన్ని అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరలో అందరికీ ఆమోదయోగ్యంగా నిర్ణయాన్ని తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాయకులు ఇచ్చిన హామీ, స్పందించిన తీరుపై టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ తమకు న్యాయం జరుగుతుందని సంతోషంతో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆరుమండలాలకు చెందిన భారీగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సబ్‌స్టేషన్లలో జరుగుతున్న పనులను పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ - ఏర్పాటు చేస్తున్న సౌర విద్యుత్ ప్రాజెక్ట్ పరిశీలన**

**లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**అనంతపురం విద్యుత్తు, మార్చి 07,(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలోని 20 సబ్‌స్టేషన్లలో జరుగుతున్న పనులను ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సింగనమల పరిధిలోని పెరవలి గ్రామంలో పీఎం కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేస్తున్న 4 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మరియు మెఘా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో సమావేశమై జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సౌర విద్యుత్ ప్రాజెక్ట్ పనులు వేగంగా చేపట్టాలని, జిల్లాలోని 20 సబ్‌స్టేషన్లలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.

**పథకం ప్రయోజనాలను ప్రజల్లో అవగాహన కల్పించాలి**
నాయనపల్లి క్రాస్ వద్ద పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధిదారుల ఇళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పథకం ద్వారా వినియోగదారులకు, ప్రభుత్వానికి కలిగే ప్రయోజనాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, మరింత మందిని ఈ పథకానికి ప్రోత్సహించాలని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, ఈఈ జె.వి.రమేష్, డీఈ రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**పంపిణీ చేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**



**అనంతపురం సంక్షేమం, మార్చి 07,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం నగరంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో శనివారం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు బాధితులకు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. హై షుగర్ సమస్యతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న మోహన్ కి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా చెక్కును అందించారు. అలాగే మెడ క్రింద భాగంలో నరాల సమస్యతో బాధపడుతున్న హాలిపీరకి, అపెండిక్స్ సమస్యతో చికిత్స పొందిన పార్వతికి, అలాగే శస్త్రచికిత్స చేయించుకున్న వణితకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎంపీ అందజేశారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం**
ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు అవసరమైన సమయంలో వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా సహకరించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా నిలిచిందని వారు తెలిపారు.

# మహిళల అభ్యున్నతే ఏ సమాజ ప్రగతికైనా కీలకమైన కొలమానమానం..

**- మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే వారు నిజమైన పురోగతి..**

**- తెలుగు మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.. వైయస్ జగన్**



**ఏపీ బ్యూరో, మార్చి 07 - (రిపబ్లిక్ న్యూస్) -**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, దేశ విదేశాల్లో ఉన్న తెలుగు మహిళలకు వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే వారు నిజమైన పురోగతి సాధించినట్లని వైఎస్ జగన్ పేర్కొన్నారు. “మహిళలు సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం బాగుంటుంది. తద్వారా గ్రామం, రాష్ట్రం చివరకు దేశం కూడా బాగుంటుంది. మహిళల భద్రత కోసం దిశ చట్టం వంటి భద్రతా చర్యలు అమలు చేశామని మహిళల సంక్షేమం, అభివృద్ధితో పాటు, మహిళా సాధికారత లక్ష్యంగా గత వైసీపీ హయాంలో పలు పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలు చేశామని జగన్ గుర్తు చేశారు. అన్ని రంగాల్లోనూ మహిళలను ప్రోత్సహించామని దాదాపు 32కు పైగా పథకాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని మానవాళిలో సగభాగం మాత్రమే కాక, అభివృద్ధిలోనూ మహిళలు అంతకు మించిన పాత్ర పోషిస్తుండడం సంతోష దగ్గ విషయమని రాబోవు రోజుల్లో అన్ని రంగాల్లోనూ మహిళలే కీలకంగా కీలక పాత్ర పోషించాలని జగన్ ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతే ఏ సమాజం ప్రగతికైనా కీలకమైన కొలమానమని వైఎస్ జగన్ అన్నారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన ప్రగతి సాధించినట్లని అమ్మ ఒడి, ఆసరా, చేయూత, దిశ యాప్, 50% నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని మానవాళిలో సగభాగమే కాకుండా, కుటుంబానికి, సమాజ అభివృద్ధికి మహిళలు వెన్నెముక వంటివారని జగన్ కొనియాడారు. మహిళల భద్రత, సాధికారత కోసం తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రతి స్త్రీకి ఆత్మగౌరవం దక్కాలని ఆయన ఆకాంక్షించారు..

# మహిళా దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**వేదిక కానున్న జేఎన్టీయూ ఎన్టీఆర్ ఆడిటోరియం**



**అనంతపురం జేఎన్టీయూ, మార్చి 07,(రిపబ్లిక్ న్యూస్):**
నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం – 2026 కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని, నగరంలోని జేఎన్టీయూలో ఉన్న నందమూరి తారక రామారావు ఆడిటోరియంలో (ఎన్టీఆర్ ఆడిటోరియం) జిల్లా స్థాయిలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, డిఆర్డిఎ, మెప్మా, తదితర అన్ని ఇతర శాఖల విభాగాలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఆయా శాఖల జిల్లా మరియు ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

**వివిధ రంగాలలో ప్రతిభ సాధించిన వారికి సత్కారం**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు మహిళలకు మహిళా సాధికారత, లింగ వివక్ష నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన తదితర రంగాలలో ప్రతిభ సాధించిన వారికి గౌరవ అతిథులు, ముఖ్య అతిథుల ద్వారా సత్కరించడం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాలను ఫలవంతంగా నిర్వహించాలని, ఆయా కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**మహిళా రైతు సంఘాలకు ట్రాక్టర్ల పంపిణీ: కలెక్టర్**

ఈ కార్యక్రమంలో భాగంగా డిఆర్డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు మెగా చెక్కు పంపిణీ చేయడం జరుగుతుందని డిఆర్డీఏ పిడి శైలజ తెలిపారు. బ్యాంకు లింకేజీ కింద 1301 కోట్ల రూపాయలను, స్త్రీనిధి రుణాలు కింద 240 కోట్ల రూపాయలు, ఉన్నతి పథకం కింద సుమారు 13 కోట్లు, పి.ఎం అజయ్ కింద 2.50 కోట్ల రూపాయల చెక్కులను, మహిళా రైతు సంఘాలకు ట్రాక్టర్ల పంపిణీ జిల్లా కలెక్టర్, ముఖ్య అతిథుల చేత పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపులైన్ల మార్పు వేగవంతం చేయాలి

**త్వరితగతిన సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి - నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు: కమిషనర్ పి. విశ్వనాథ్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 7)**
కర్నూలు నగరంలో డ్రైనేజీ కాలువల్లో ఉన్న తాగునీటి పైప్‌లైన్లను వెంటనే మార్చే చర్యలను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఇంజినీరింగ్ అధికారులు, అమినిటీస్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఈ అంశంపై సమీక్షించారు.
తాగునీటి సరఫరాకు సంబంధించిన డీఈలు, ఏఈలు పూర్తి బాధ్యతతో పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం గమనించినట్లయితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పైప్‌లైన్ మార్పు పనుల్లో ఆలస్యం లేకుండా వీలైనంత త్వరగా సర్వే నిర్వహించి అవసరమైన



ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
నగరంలో అతిసారం వంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లు ఉండటం వల్ల ప్రజారోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మార్పు పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.
డ్రైనేజీ కాలువల్లో కనెక్షన్ పైప్‌లైన్లు ఉన్నట్లు ప్రజలు గుర్తిస్తే మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని, అవసరమైన సామాగ్రి అందిస్తే మున్సిపల్ సిబ్బంది ఉచితంగా పైపులను మార్చుతారని కమిషనర్ తెలిపారు. సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు పంటను కొనకుండా పొగాకు కంపెనీ వాళ్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారు

**తక్షణమే రైతులను ఆదుకోవాలని సిపిఐరైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం డిమాండ్**

**కర్నూలు ప్రతినిధి, మార్చి 07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లాలో పొగాకు పంటను కొనకుండా పొగాకు కంపెనీ వాళ్ళు ఇబ్బంది పెడుతున్నారు దీని ద్వారా రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే పొగాకు రైతులను ఆదుకోవాలని సిపిఐఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం శనివారం రోజున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు కర్నూలు జిల్లాలో కల్లూరు కర్నూలు ఓర్వకల్లు కోడుమూరు పత్తికొండ ఆస్పరి ఆలూరు తదితర ప్రాంతాల్లో పొగాకు విస్తారంగా వేశారు బల్లి జిపి ఐటిసి తదితర కంపెనీల విత్తనాలు తీసుకొచ్చి పంట పండించారు నాణ్యమైన పంట నాణ్యంగా ఉన్న ఏజెంట్లు ఒక కపిని వారు పొగాకు నాణ్యత సరిగా లేదని ఒక ముద్ర వేసి పొగాకును వాపస్ పంపుతున్నారు. దీని ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు ఈ పొగాకు పట్టణం బయట ఎవరూ కూడా కొనడానికి వీల్లేదు అటువంటి పంటను రైతు తమ ఇళ్లల్లో పెట్టుకోలేరు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి కంపెనీ వారు పనిగట్టుకుని రైతులను దోపిడీ చేస్తున్నారు ఒక క్వింటాల్ 16 వేల రూపాయలు నుండి 18,000 దాకా ధర ఉన్నది ఇంత



ధర ఉండగానే పొగ కొనకుండా జిల్లాలో పొగాకు రైతులను తీవ్రంగా కష్టాల గురి చేస్తున్నారు జిల్లా యంత్రాంగము గాని లేదా వ్యవసాయ అధికారులు కానీ లేదా రెవెన్యూ అధికారులు కానీ దీని గురించి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు కావున తక్షణమే రైతులు పండించిన అన్ని రకాల కంపెనీల పొగాకును కొనుగోలు చేయాలి కంపెనీ వారు ఒక విత్తనము ఇచ్చే సమయంలో తమ కంపెనీ వారే మీ పొగాకు కొనుగోలు చేస్తారని నమ్మ పలికారు పంట పండిన తర్వాత కొనుగోలు చేయమని చేతులు ఎత్తేస్తున్నారు ఈ విధంగా రైతుల మోసగించి అన్యాయం చేస్తున్న జిల్లాకు సంబంధించిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని లేదా జిల్లా కలెక్టర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు సమస్య చాలా తీవ్రంగా ఉన్నది ఇప్పటికైనా వెంటనే స్పందించి పొగాకును కొనుగోలు చేయాలి పంట దిగుబడి వచ్చి రెండు నెలలు అయింది ఈ పంటను ఎక్కడ నిల్వ ఉంచుకోలేరు పరిస్థితి చాలా దారుణంగా ఉంది కావున జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే పొగాకు కంపెనీ యజమాలను పిలిపించి రైతు సంఘం నాయకులు పిలిపించి వారి సమక్షంలో చర్చించి రైతులు పండించిన అన్ని రకాల పొగాకును తక్షణమే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు

# నడిరోడ్డు పై వాహనాలు పార్కింగ్

**వాహనదారులకు ఇబ్బంది కరం**

**చర్యలు చేపట్టని ట్రాఫిక్ పోలీసులు**

**ట్రాఫిక్ డిఎస్పి దృష్టి సారించాలి**

**నగరంలో పార్కింగ్ స్థలం శూన్యం**

**ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం**






**రిపబ్లిక్ స్పెషల్ స్టోరీ, మార్చి 07, అనంతపురం**
రాత్రి వేళల్లో నడిరోడ్డుపై వాహనదారులు ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేసి వదిలేసి వెళుతున్నారు. రోడ్డు నియమ బంధలను అతిక్రమించి ఎలా పడితే అలా వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టేస్తున్నారు. దీంతో నగరంలో మిగతా వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. స్థానిక మెహ్ ఫిల్ వద్ద నుండి టౌన్ బ్యాంక్ మీదుగా టవర్ క్లాక్ సమీపంలో నున్న కీర్తి మెడికల్ స్టోర్ వద్ద, తిరిగి టవర్ క్లాక్ సమీపంలోని మున్సిపల్ కాంప్లెక్స్ మెడికల్ స్టోర్ ల ముందున్న ప్రధాన రోడ్లపై, అక్కడ నుంచి ఏపీఎస్పీడీసీఎల్ బిల్ కౌంటర్ నుండి మారుతి లాడ్జ్ ముందు వరకు జోయాస్ ఆలుక్కాస్ కాంప్లెక్స్ నుండి రఘు వీరా కాంప్లెక్స్ ముందు వరకు వాహనాలను తమకు ఇష్టం వచ్చినట్లు నడిరోడ్లపైనే పార్కింగ్ చేశారు. దీంతో నగరంలోని వాహనదారులు అనేక ఇబ్బందులు పడడమే కాక, భారీ ట్రాఫిక్ అంతరాయానికి ప్రధాన కారణమవుతుంది. అంతేకాక మాసినేని గ్రాండ్ హోటల్ నుండి మునిరత్నం ఆఫీస్ ముందు వరకు అక్కడ నుంచి శ్రీకంఠం సర్కిల్ వరకు వివిధ వాహనాలు, ప్రైవేట్ బస్సులు నడిరోడ్లపైనే ఆపేశారు. రోడ్లపై భారీ వాహనాలు ఉండడం వల్ల రోడ్లపై ప్రయాణించే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటితో మిగతా ద్విచక్ర వాహనదారులు ఈ వాహనాలను దాటి వెళ్లాలంటేనే అసౌకర్యాలకు గురవుతున్నారు. భారీ వాహనాలు రోడ్లపై ఉండడం వల్ల మిగతా వాహనదారులు అటు వెళ్లలేక
నానా అగచాట్లకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు వెళ్లాల్సిన దారిలో భారీ వాహనాలు ఉండడం వల్ల ముందుకు వెళ్లలేక తిరిగి వెనక్కు వెళ్లలేక విసిగి వేసారి పోతున్నారు.

**రాత్రివేళ వాహనాలు రోడ్లపై నగరంలో అనేకం**

శ్రీ కంఠం సర్కిల్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు పార్కింగ్ చేసిన వాహనాలు అనేకం. అవసరాల నిమిత్తం నడిరోడ్లపై వాహనాలను ఆపేసి వారి పనికొద్దీ వెళ్లిపోయారు. రాత్రివేళ సుదూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల అవసరాల నిమిత్తం రోడ్లపైనే ప్రైవేట్ బస్సులు నిలిపి ఉన్నారు. వీటిలో భాగంగా రాత్రి 9:30 నుంచి 10 గంటలకు హైదరాబాద్, విజయవాడ, తిరుపతి ఇలా అనేక సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు నడిరోడ్లపై ఆగి ఉండడం వల్ల మిగతా వాహన దారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నగరంలో రోడ్లపై రాత్రి సమయాల్లోనే వాహనాలు అనేకం.
వీటన్నిటిని దాటుకొని వెళ్లడానికి ద్విచక్ర వాహనదారులకు చుక్కలు కనబడుతున్నాయి. నడిరోడ్లపైనే కార్లు ఆపడం వల్ల వాటిని దాటి వెళ్లడానికి ఆటో చోదకులు ప్రయాణం సాగించాల్సి ఉంది.వీరు ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కార్లకు ప్రమాదవశాత్తు ఆటోలో తగిలితే గొడవలు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉంది. దీనివల్ల ఆటో చోదకులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

**రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులకు “సినిమా“**

రాత్రి వేళల్లో నగరంలో ద్విచక్ర వాహనదారులకు ప్రయాణం అంటేనే “సినిమా“ కనిపిస్తోంది. తమ వాహనాలను పార్కింగ్ చేయాలంటేనే నగరంలో పార్కింగ్ స్థలం లేక
వాహన చోదకులు ఎక్కడ పార్కింగ్ చేయాలో తెలియని పరిస్థితి నగరంలో ఏర్పడింది. కుటుంబంతో ప్రయాణం అంటేనే నగరంలో నరకయాతన కనబడుతోంది. కుటుంబ వ్యక్తులతో వెళుతున్నప్పుడు నడిరోడ్డుపై కార్లు ఆగడం వల్ల
ఆ వాహనాలు దాటుకుని వెళ్ళాలంటేనే ద్విచక్ర వాహనదారులకు తలనొప్పిగా మారింది. వాహనాల్లో ఉన్న పిల్లలైతే అసహనానికి గురవుతున్నారు. దీంతో కుటుంబ పెద్దలు పిల్లలను తీసుకుని వాహనాలలో ప్రయాణం అంటేనే విసిగి వేసారి పోతున్నారు. నగరంలో ఇరుకుగా రోడ్లు ఉండడంవల్ల పార్కింగ్ చేయడానికి ద్విచక్ర వాహనా దారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నగరంలో ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ స్థలాలు లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు.


**కార్పొరేషన్ లో పార్కింగ్ అంటేనే కాకెత్తుతుంది**

నగరంలో ఇరుకు రోడ్లు ఉండడం వల్ల వివిధ వాహనదారులు తమ వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేయాలో అర్థం కాక దిక్కుతోచని పరిస్థితుల్లో నడిరోడ్లపైనే పార్కింగ్ చేసి వెళ్తున్నారు. వెడల్పాటి రోడ్లను నిర్మించి వాటి పక్కనే భారీ వాహనాలకు, ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ స్థలాలను నిర్మించాల్సి ఉంది. అయితే నగర కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వాల తప్పిదం వల్ల అనంతపురం నగర కార్పొరేషన్ లో వాహనాల పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వివిధ వాహనదారులు ఎన్నో ఇబ్బందులు, అసౌకర్యాలకు గురవుతున్నారు. నగర సుందరీకరణలో భాగంగా వెడల్పు రోడ్లు వేసినప్పటికీ కూడా కొందరు అధికారుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం వల్ల నగరంలో పార్కింగ్ స్థలాలను నిర్మించలేక నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో రాత్రి సమయాల్లోనే కాకపగటి వేళల్లో కూడా నగరంలో ఎలా పడితే అలా ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేసి వెళ్లడం వల్ల మిగతా వాహనదారులు రోడ్లలో ప్రయాణం అంటేనే భయాందోళనకు గురవుతున్నారు.
వివిధ వాహనాలు రోడ్లలో ఉండడం వల్ల వాహనాల వెనక నుంచి ముందుకు వెళ్లేటప్పుడు ఎదురుగా వస్తున్న వాహనాలు వేగ నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. నగరంలో వేగ నియంత్రణ కోల్పోయిన వాహనదారులు ఎంతోమంది యాక్సిడెంట్లలో ప్రమాదాలకు గురై, ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలో నగరంలో ఎన్నో. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఎందుకు నగరంలో పార్కింగ్ స్థలాలపై దృష్టి పెట్టలేకపోయారో వారి అంతరాత్మకే తెలియాల్సి ఉంది.
ప్రజా ప్రతినిధులు ధనార్జనకే ప్రాధాన్యత ఇస్తారు కానీ, ప్రజా ప్రయోజనాల కోసం ప్రాధాన్యత ఇవ్వరు. ఎందుకు నిదర్శనమే అనంతపురం నగర కార్పొరేషన్ ప్రత్యక్ష సాక్ష్యం.

**రోడ్లపై వాహనాలు నిలపడాన్ని నియంత్రించాలి**

నడిరోడ్లపై వాహనాలు ఉన్నా కూడా ట్రాఫిక్ పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్ల నియమ నిబంధనాలను అతిక్రమించి ఇష్టసారంగా వ్యవహరించిన వాహనదారులపై చర్యలు తీసుకోవాల్సిన





టాపిక్ పోలీసులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో వాహనదారులు ఎలా పడితే అలా నడిరోడ్లపైనే తమ వాహనాలను ఆపి ట్రాఫిక్ అంతరాయానికి ప్రధాన కారణమవుతున్నారు. అసలే వేసవికాలం ఆపై మండుటెండలు వీటిని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీసులు
రోడ్లపై వాహనాలు నిలపడాన్ని నియంత్రించాల్సి ఉంది. వేసవిలో “విద్యుత్“ వాహనాలు రోడ్లపై వదిలేయడంతో ప్రమాదవశాత్తు మండుటెండలకు వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. వీటిని పరిగణలోకి తీసుకొని రోడ్డు నియమ నిబంధనలు అతిక్రమించిన వాహనాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే మిగతా వాహనదారులు వాహనాలను కోల్పోయే ప్రమాదం ఉంది. లక్షలు వెచ్చించి కొన్న వాహనాలు ప్రమాదాలకు గురైన వాహనాల ద్వారా మిగతా వాహనాలు
ప్రమాదాలకు గురైతే .. వాటితో ప్రమాదాలు జరిగినప్పుడు జాగ్రత్తలు పాటించకపోవడంతో వాహనదారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది..వాహనాలు రోడ్లపై ఉండడం మిగతా వాహనదారులకు ఇబ్బంది కలిగించడమే అవుతుంది. వీటితో ఆర్థిక నష్టం కలగడమే కాక.. భారీ ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఎంతైనా ఉంది. ట్రాఫిక్ పోలీసులు విధినిర్వహణలో అలసత్వం వీడాల్సి ఉంది. రాత్రి సమయాల్లో నడిరోడ్లపై ఉంచిన వాహనాలను ట్రాఫిక్ పోలీసులు తొలగించాల్సి ఉంది. వీటిపై ట్రాఫిక్ డిఎస్పి దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేసి నగరంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. నడిరోడ్లపై ఉంచిన వాహనాలపై ట్రాఫిక్ డిఎస్పి ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే..

**ప్రమాదాలు జరిగినప్పుడే ప్రజాప్రతినిధులను ఆడిపోసుకుంటాం**

అధికారుల సమన్వయంలోపమూ, ప్రజాప్రతినిధుల ప్రగల్బాలూ నగర ప్రజలకు శాపాలుగా మారాయి. ఎలక్షన్ ముందు ఉచిత వాగ్దానాలను వెదజల్లి .. రాజకీయం పట్టం ఎక్కి కూర్చున్న తర్వాత ఇచ్చిన వాగ్దానాలను చెప్పకనే .. మరిచిపోతారు. వాగ్దానాలు ఉచితమే అయినా వీటిని వినడానికి ప్రజలు ఎగబడతారు. వారికోసం నిలబడతారు
కానీ సమస్యలు తీర్చమని ఎవరు అడగలేక మౌనంగా ఉండిపోతారు. అడిగితే ప్రశ్నిస్తారంటారు. అడగకపోతే అధికారులు స్పందించరు.. ప్రజాప్రతినిధులు ఊసెత్తరు. సమస్య తీరదు .. ప్రయాణం ఆగదు.. ఇబ్బందులు ఎదురైనప్పుడే అధికారులు గుర్తొస్తారు. ప్రమాదాలు జరిగినప్పుడే ప్రజాప్రతినిధులను ఆడిపోసుకుంటారు. ఇవన్నీ జరగమెరిగిన నగ్న సత్యాలే. అయినప్పటికీ కూడా ఏ ఒక్కరూ నిలబడి అడగరు. నష్టం జరిగిన తర్వాత ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి జీవితకాలం సరిపోదు. కానీ ఎదురవుతున్న సమస్యలపై ఎదురు తిరిగి ప్రశ్నించరు ఎందుకో మరి. యాక్సిడెంట్లలో ప్రాణాలు కోల్పోయినప్పుడే గుండెలను బాదుకొని అరుస్తాం... మనిషి చావక ముందే మనం మేల్కొని ఆ అరుపులు ఏదో మనిషి ప్రాణం బ్రతికున్నప్పుడే గట్టిగా ప్రశ్నిస్తే సమస్య సమిసిపోక తప్పదని గుర్తుపెట్టుకో మిత్రమా ..

# ఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా కార్డన్ అండ్ సర్చ్ నిర్వహణ

### డ్రోన్ కెమెరాలతో మారుమూల ప్రాంతాలను తనిఖీ -ఏఎస్పీ ఎం.జావళి







**నంద్యాల క్రైం, మార్చి 7, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా నంద్యాల సబ్ డివిజన్‌లో రైల్వే స్టేషన్, గూడ్స్ షెడ్, బొగ్గులైన్ మొదలగు ప్రాంతాలలో సుమారు 40 మంది పోలీసు సిబ్బందితో ఏఎస్పీ ఎం.జావళి ఆధ్వర్యంలో శనివారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏఎస్పీ ఎం.జావళి మాట్లాడుతూ నేరగాళ్ల కదలికలను కనిపెట్టేందుకు, మారుమూల ప్రాంతాలను తనిఖీ చేసేందుకు ఈ ఆపరేషన్‌లో అధునాతన డ్రోన్ కెమెరాలను ఉపయోగించామన్నారు. ఖాళీ భవనాలు, నిర్మానుష్య ప్రదేశాలను డ్రోన్ల ద్వారా క్షుణ్ణంగా వీడియో రికార్డింగ్ చేస్తూ తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు,ఖాళీ భవనాలు, రైల్వే స్టేషన్‌లో వాహనాలను, అనుమానం ఉన్న ప్రయాణికులను, ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్‌లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వేణుగోపాల్, అస్రార్ భాష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ల పై మరింత నిఘా పెంచాలి

### డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బీ దేవి

### లింగ నిర్ధారణ నిషేధ చట్ట అమలు కమిటీ తీర్మానం




మాట్లాడుతున్న డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బీ దేవి

**అనంతపురం వైద్యం, మార్చి 07, ( రిపబ్లిక్ న్యూస్ ):** లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా జిల్లాలో మరింత పటిష్టమైన నిఘా పెంచాలని పి సి పి ఎన్ డి టి చట్టం అమలు సలహా కమిటీ తీర్మానించింది.శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎంహెచ్వో డాక్టర్ ఈ .బి. దేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం, అమలు అనే అంశంపై సమీక్ష జరిగింది. జిల్లాలో 188 స్కానింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయని , వీటిని వైద్య ఆరోగ్య బృందాలు తరచూ తనిఖీలు చేసి లింగ నిర్ధారణ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది. జిల్లాలో మరో 9 స్కానింగ్ సెంటర్లు కొత్తవి ప్రారంభించేందుకు, 12 కు రెన్యువల్ అనుమతి ఇచ్చేందుకు, మరో 20 స్కానింగ్ సెంటర్ల లో సిబ్బంది, యంత్రాల మార్పులకు సమావేశం ఆమోదం తెలిపింది. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భాలు జరగకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ ,వైద్యశాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషిచేసి వాటి తగ్గింపులో ముందుండాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, చిన్నపిల్లల వైద్య నిపుణులు రవికుమార్, ప్రభుత్వ గైనకాలజిస్ట్ ఇందిరా ప్రియదర్శిని, రెడ్ సంస్థ ప్రతినిధి అనిత, పెథాలజీ ప్రొఫెసర్ పూర్ణచంద్రశేఖర్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జయలక్ష్మి, నాగ శశిభూషణ్ రెడ్డి, విష్ణుమూర్తి, సురేందర్ రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు, డిపిహెచ్ఎన్ఓ ప్రమీల దేవి, లీగల్ కన్సల్టెంట్ సంధ్యారాణి, డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, స్టాటిస్టికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఆరోగ్య విద్యాధికారి గంగాధర్, డెమో సిబ్బంది వేణుగోపాల్, ఆషా రాణి, , వెంకటేశ్వరరావు,కిరణ్, , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, బ్యూరోమార్చి 07 (రిపబ్లిక్ న్యూస్):** ఈ నెల 9వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జరగనున్న నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను సమగ్రంగా, ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కొత్త బురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమం నిర్వహించనున్న ప్రదేశాలు, హెలిప్యాడ్ మైదానం, సభాస్థలి తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లతో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, వాహనాల పార్కింగ్, తాగునీటి సదుపాయం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందు నిర్వహించనున్న అడ్వాన్స్ సెక్యూరిటీ లియాజన్ (ఏ ఎస్ ఎల్) సర్వేకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై ట్రయల్ రన్ నిర్వహించగా, వాటిని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందర్శించనున్న రైతు పొలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి సాగు పరిస్థితులు, పంటల స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి అయ్యే కార్యక్రమం సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదుపరి సభాస్థలిని సందర్శించిన జిల్లా కలెక్టర్ వేదిక ఏర్పాటు, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, నీడ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డిఓ నరసింహులు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ - శక్తి టీం



**బండి ఆత్మకూరు, మార్చి 7, (రిపబ్లిక్ న్యూస్):-** మహిళల రక్షణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ రూపొందించినట్లు నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ డిఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీలు తెలిపారు. పోలీసు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి టీం సభ్యులు శక్తి యాప్ ప్రాముఖ్యతపై బాలికలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా శక్తి యాప్ ప్రాముఖ్యత, డౌన్లోడ్ చేసుకునే విధానం, యాప్ ఏవిధంగా వినియోగించాలనే అంశాలపై వారు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు నిర్మూలించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ ప్రత్యేకంగా రూపొందించిందని వివరించారు. బాల్య వివాహాలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలో వంటి వాటి కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1098 కాల్ చేసి సంప్రదించాలన్నారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. వీటితోపాటు నంద్యాలలోని వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను వారు వివరించారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్ , ఎక్కడైనా ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న మహిళల పై ఎవరైనా ఆకతాయిలు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి నేరాలకు పాల్పడితే ఎమర్జెన్సీ నెంబర్లు 100,112 లకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ప్రతి అమ్మాయి, మహిళల మొబైల్ ఫోన్ లో శక్తి యాప్ కచ్చితంగా ఉండాలని వారు సూచించారు. ఇంటికి వెళ్లిన తర్వాత బాలికలు తమ తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లో కూడా శక్తి యాప్ డౌన్లోడ్ చేసి వాటి ప్రాముఖ్యతను వివరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**పాణ్యం ప్రతినిధి,మార్చి07,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ).** స్థానిక శాంతిరాం, ఆర్ జి యమ్, కళాశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఘనంగా జరిగింది కార్యక్రమానికిజిల్లా ప్రజా రవాణా అధికారి రజియా సుల్తానా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజంలో లింగ వివక్షను తొలగించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు మరియు మహిళలు నైపుణ్య అభివృద్ధి మరియు జ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టాలని ప్రోత్సహించారు. ఉపాధిని పొందడం, స్వాతంత్ర్యం సాధించడం మరియు మహిళల్లో వ్యక్తిత్వాన్ని బలోపేతం చేయడానికి విద్య మరియు నైపుణ్య నిర్మాణం అవసరమని ఆమె పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రహ్మణ్యం ఈ సంవత్సరం ఇవ్వండి మరియు సంపాదించండి ఇవ్వడం ద్వారా సాధికారత మరియు ఆవిష్కరణ ద్వారా సంపాదించడం అనే ఇతివృత్తంపై మాట్లాడారు. వ్యక్తులు జ్ఞానాన్ని పంచుకున్నప్పుడు, ఒకరినొకరు ఆదరించినప్పుడు మరియు వినూత్న ఆలోచన ద్వారా అవకాశాలను సృష్టించినప్పుడు సాధికారత పెరుగుతుందని ఆయన హైలైట్ చేశారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థినుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల సమయాలకు అనుగుణంగా (ఉదయం మరియు సాయంత్రం) ప్రత్యేకంగా ఒక కళాశాల బస్సును ఏర్పాటు చేయాలని మేడమ్ గారిని వినతిపూర్వకంగా అభ్యర్థించారు. ముఖ్యంగా విద్యార్థినుల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ బస్సును సాధ్యమైనంత వరకు విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా నడపాలని సూచించారు.ఈ విషయాన్ని గౌరవంగా పరిగణించిన , ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకునేందుకు అంగీకరిం మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ వి. నాగమణి వేడుకను నిర్వహించడంలో మరియు సంస్థలో మహిళా కేంద్రీకృత కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఆమె అంకితభావంతో చేసిన కృషిని ప్రశంసించారు. మహిళా అధ్యాపక సభ్యుల విజయాలను కూడా గుర్తించారు. డాక్టరేట్ డిగ్రీని విజయవంతంగా పొందినందుకు డాక్టర్ ఎన్. రమాదేవిని సత్కరించగా, కళాశాలలో పదేళ్ల నిరంతర సేవను పూర్తి చేసినందుకు శ్రీమతి అలేఖ్య హిమ బిందును సత్కరించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, వివిధ సౌకర్యాల డీన్‌లు, మహిళా అధ్యాపక సభ్యులు మరియు విద్యార్థినులు చురుకుగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా, విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యుల కోసం అనేక సరదా ఆటలు మరియు కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి, ఈ సందర్భంగా ఆటల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.విద్య మరియు సమాజంలో మహిళలకు అవకాశాలను సృష్టించడంలో ఐక్యత, సాధికారత మరియు నిరంతర నిబద్ధత అనే సందేశంతో వేడుక ముగిసింది.

# జిల్లాలో తలసరి ఆదాయాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి అవసరం

### -ఎస్డిజి, కేపిఐసూచికల్లో మరింత పురోగతి సాధించాలి

### -ప్రభుత్వ శాఖలు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 7)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో తలసరి ఆదాయాన్ని పెంచే దిశగా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

శనివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు (ఎస్ డి జి), జిల్లా స్థూల ఉత్పత్తి ( జిడిడిపి) మరియు జిల్లా కీలక పనితీరు సూచికలు (కేపిఐ)పై వ్యవసాయ అనుబంధ శాఖలు, రవాణా, ఐసిడిఎస్, సంక్షేమం, టూరిజం, ఆర్టీసీ, పరిశ్రమలు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తలసరి ఆదాయం పెంపునకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లా భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా లక్ష్యాలను నిర్ధారించుకోవాలని తెలిపారు. జిల్లాలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు (ఎస్ డి జి), కీలక పనితీరు సూచికలు (కెపిఐ)లో ఇప్పటికే కొంత పురోగతి ఉన్నప్పటికీ మరింత మెరుగుదల అవసరమని పేర్కొన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సాగుభూమి విస్తీర్ణాన్ని పెంచి రైతుల ఆదాయాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయ అనుబంధ శాఖలు, పరిశ్రమలు, పర్యాటక రంగాల ద్వారా జిల్లాలో తలసరి ఆదాయం పెంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి శాఖ తమ ముఖ్య అంశాలు, బడ్జెట్ వివరాలు, ఆన్‌లైన్ సేవలను క్లుప్తంగా చూపించే "అట్ ఎ గ్లాన్స్" నివేదికను సిద్ధం చేయాలని తెలిపారు.


పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ విషయంలో వెనుకబడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలు ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. జిల్లాలో హాస్టళ్ల నిర్వహణ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయా శాఖలు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు.

జిల్లాలో టీనేజ్ గర్భధారణలను నియంత్రించేందుకు ఐసిడిఎస్ పీడీ, డీఎంహెచ్ఓలు కలిసి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పబ్లిక్ పర్సెప్షన్‌లో నెగిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తున్న శాఖల అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎంపీడీఓలు వారానికి ఒక్కసారి హాస్టళ్లు, పాఠశాలలను తనిఖీ చేసి ఫోటోలు పంపాలని ఆదేశించారు.

కింది స్థాయి సిబ్బంది క్షేత్ర స్థాయి సందర్శనల సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అన్ని శాఖల అధికారులు పనిచేయాలని అన్నారు.

ఈ సమావేశంలో సీపీఓ భారతి, డీఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డీఈఓ సుధాకర్, డీపీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అనాదిగా మహిళ పరమ పూజ్యనీయం




(రిపబ్లిక్ న్యూస్ స్పెషల్ స్టోరీ, మార్చి 07,

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్త్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్దరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా




ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమేడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హోమిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

## అన్నిరంగాల్లో ఏఐ విప్లవం

### ఏఐని అంది పుచ్చుకోవడంలోనూ ముందంజలో మహిళ



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు ప్రపంచాన్ని,పని వాతావరణాన్ని సమూలంగా మారుస్తున్నది. అన్నిరంగాల్లో తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత తరుణంలో... భారతదేశం లోని మహిళా ఉద్యోగులు ఏఐని స్వీకరించడంలో పురుషులతో సమానంగానే కాకుండా, వారి కంటే ముందున్నారని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్‌వర్క్ అయిన 'లింక్డ్ఇన్' తాజా పరిశోధనలో వెల్లడైంది. తమ వ్యాపారాలను మరింత విస్తరించడానికి వీరు 'ఏఐ ఆధారిత ఆటోమేషన్', స్మార్ట్ వర్క్‌ఫ్లోలు మరియు డేటా ఆధారిత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇస్తూ.. తమ సంస్థల్లో 'డిజిటల్ పరివర్తన'కు నాంది పలుకుతున్నారు. దీనిపై లింక్డ్ఇన్ కెరీర్ ఎక్స్‌పర్ట్, ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నిరాజితా బెనర్జీ మాట్లాడుతూ.. 'భారతదేశంలోని మహిళా ఉద్యోగులు ఏఐ సాధనాలను ఉపయోగించడంలో బలమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ.. లేబర్ మార్కెట్ వాస్తవ పరిస్థితులు మాత్రం కాస్త నిరాశజనకంగానే ఉన్నాయి. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలో మహిళా కార్మికుల భాగస్వామ్యం ఇప్పటికీ 28.1శాతంతో చాలా తక్కువగా ఉంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి కేవలం సాంకేతికత ఒక్కటే సరిపోదు. అయితే ఇక్కడో ప్రోత్సాహకరమైన విషయం ఏమిటంటే... ఇప్పటికే విధుల్లో ఉన్న అనేక మంది మహిళలు ఏఐ పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. మరింత ఉత్పాదకతను సాధించే సాధనంగా వారు ఏఐని చూస్తున్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలకు అవసరమైన ఏఐ నైపుణ్యాలను వారు వేగంగా అందిపుచ్చుకుంటున్నారు. పనిలో తమ ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపించడానికి, నాయకత్వ పాత్రల్లో ఎదగడానికి మహిళలకు ఏఐ ఒక బలమైన సాధనంగా ఉపయోగపడుతుంది,' అని అన్నారు. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలోని మహిళా నిపుణుల్లో 90 శాతం మంది... కార్యాలయాల్లో ఏఐ సాధనాలను ఉపయోగించడం పట్ల తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామని చెప్పారు. ఇది పురుషుల కంటే ఎక్కువ. అంతేకాకుండా, ఏఐ సామర్థ్యాలను పెంపొందించుకోవడంలో కూడా మహిళలు మరింత చురుకుగా ఉన్నారు. తమ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవడానికి 35 శాతం మంది మహిళలు చురుకుగా ఏఐ నైపుణ్యాలను నేర్చుకుంటుండగా, పురుషుల్లో ఈ సంఖ్య 29 శాతంగా మాత్రమే ఉంది. ఈ సానుకూల ధోరణి కేవలం కార్యాలయాలకే పరిమితం కాలేదు. వ్యాపారవేత్తల విభాగంలో కూడా... తమ కంపెనీల వృద్ధిపై పురుషుల కంటే మహిళా వ్యవస్థాపకులు అత్యంత సానుకూలంగా ఉన్నారు. వేగంగా మారుతున్న పరిస్థితులను ఎదుర్కొంటున్న మహిళా నిపుణులకు, ఏఐని స్వీకరించడం అనేది ఒక కెరీర్ అడ్వాంటేజ్ మాత్రమే కాదు.. వారు కోరుకునే కెరీర్ వైపు పయనించడానికి ఇది ఒక తోడ్పాటుగా గుర్తించాలి.



## 20వ శతాబ్దంలో మహిళా దినోత్సవానికి బీజం

### మహిళల సమానత్వం కోసం జరిగిన పోరాటం

: మార్చి 8 మహిళలకు అంకితమైన రోజు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ.. లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలు సాధిస్తున్నారు.. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. స్త్రీ కుటుంబానికి కళ్ళు, ఇంటికి దీపం ఇల్లాలు.. ఒకప్పుడు నాలుగు గోడలకే పరిమితమైన మహిళలు నేడు అన్వేషించని రంగం లేదు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా నిలుస్తున్నారు. తాను ఎంచుకున్న రంగంలో తమదైన ముద్ర వేస్తూ విజయాలు అందుకుంటున్నారు. తాము ఎవరికీ తీసిపోనని నిరూపించుకుంటున్నారు. వివిధ రంగాలలోని మహిళలు సాధించిన విజయాలను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైంది. ఈ దినోత్సవ వేడుకలు ఉత్తర అమెరికా, యూరప్‌లోని కార్మిక ఉద్యమాల నుంచి ఉద్భవించాయి. మొదటి జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్‌లో ఫిబ్రవరి 28వ తేదీ, 1909 జరుపుకున్నారు. 1908లో న్యూయార్క్‌లో జరిగిన వస్త్ర కార్మికుల సమ్మె జ్ఞాపకార్థం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. న్యూయార్క్‌లో సోషలిస్ట్ మహిళలు, వస్త్ర కార్మికులు తక్కువ పని గంటలు, అధిక వేతనాలు, ఓటు హక్కును డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అలా మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అవును యూరోపియన్ కార్యకర్తలు మహిళలకు ప్రత్యేక రోజును కేటాయించాలని ప్రచారం ప్రారంభించారు. తమ ఓటు హక్కును డిమాండ్ చేశారు. అంతేకాదు సమాన వేతనం, పని హక్కుల కోసం నాయకత్వం వహించారు. ఈసారి ఈ ర్యాలీలలో పది లక్షల మందికి పైగా పాల్గొన్నారు. తరువాత 1910లో కోపెన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశంలో క్లారా జెట్కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిపాదించారు. ఆ ఆలోచన ఆమోదించబడింది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 థీమ్..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి ఏడాది ఒక్కో థీమ్‌తో జరుపుకుంటారు. అయితే ఈ ఏడాది 2026 కు సంబంధించి మహిళా సాధికారత, సమానత్వం, నాయకత్వం వంటి అంశాలపై దృష్టి సారించే విధంగా థీమ్ రెడీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు సమాజంలో మార్పు తీసుకురావడానికి రూపొందించారు. ఈసారి ప్రత్యేక థీమ్ »**Give To Gain**».. అంటే ఒకరికి ఒకరు సహాయం చేసుకోవడం తద్వారా ప్రయోజనం పొందడం.






printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com